


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 132 | శనివారం 16 - 05 -2026 | పేజీలు : 12 | వెల-3


## రాణించిన కార్తీక్ శర్మ, శివమ్ దూబే...








## పొరుగు రాష్ట్రం నేతతో నన్ను పోల్చవద్దు..



మంగళగిరిలో జనసేన ఉద్యమి సమావేశం

శస్త్రచికిత్స తర్వాత తొలిసారిగా సమావేశానికి విచ్చేసిన పవన్

జనసేన క్యాడర్ కు దిశానిర్దేశం

2019లో తనను రెండు చోట్లా ఓడించారు వెల్లడి




# 'అడ్వాన్స్‌డ్ ప్రదేశ్'..

## చంద్రబాబు ఆలోచనలు మామూలుగా ఉండవు


పుట్టపర్తిలో వేల కోట్ల విలువైన భారీ రక్షణ ప్రాజెక్టులకు శంకుస్థాపన

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం, విజన్‌పై రాజ్ నాథ్ సింగ్ ప్రశంసల వర్షం

ఏపీని దేశానికే రక్షణ హబ్‌గా మార్చే ప్రణాళికలో భాగంగా కీలక అడుగులు

కర్నూలులో డ్రోన్ సిటీ ఏర్పాటుకు 8 కంపెనీల సంయుక్త ప్రయత్నం

రక్షణ ఉత్పత్తి, ఎగుమతుల్లో భారత్ అపూర్వ వృద్ధి సాధించిందని వెల్లడి



## ప్రశాంతి నిలయం దర్శించుకున్న లోకేశ్



శ్రీ సత్యసాయి జిల్లాలో మంత్రి నారా లోకేశ్ రెండో రోజు పర్యటన కొనసాగుతోంది. శుక్రవారం ఉదయం పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయాన్ని మంత్రి సందర్శించారు. ప్రశాంతి నిలయంలో లోకేశ్‌కు సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ నిర్వాహకులు స్వాగతం పలికారు. అనంతరం సాయి కుల్వంత్ మందిరంలోని శ్రీ భగవాన్ సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, టీడీపీ స్టేట్ మీడియా కోఆర్డినేట్ రాష్ట్ర కార్యదర్శి బి.వి రాముడు తదితరులు పాల్గొన్నారు. పుట్టపర్తిలో అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్ క్రాఫ్ట్(ఏఎంసీఏ) తయారీ కేంద్రానికి శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొననున్నారు. ఏఎంసీఏ ఇంటిగ్రేషన్, ఫ్లైట్ టెస్టింగ్ సెంటర్, ఏరోనాటికల్ డెవలప్ మెంట్ ఏజెన్సీ, ఇతర రక్షణ రంగ ప్రాజెక్టులకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సీఎం చంద్రబాబు నాయుడుతో కలిసి శంకుస్థాపన చేయనున్నారు. రూ.15,803 కోట్లతో ఏఎమ్‌సీఏ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరగనుంది. దీంతో 7,500 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నారు.

## ఉన్నత విద్యారంగం బలోపేతానికి చర్యలు

### యూనివర్సిటీల్లో 1,523 ఫ్యాకల్టీ పోస్టులు భర్తీ

### విద్యాశాఖ మంత్రి నారాలోకేశ్ వెల్లడి

ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యారంగం బలోపేతానికి ప్రభుత్వం మరో ముందడుగు వేస్తుందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. రాష్ట్రంలోని 19 యూనివర్సిటీలు, ఆర్జీయూకేటీ వర్సిటీల్లో 1,523 ఫ్యాకల్టీ పోస్టులు భర్తీ చేయనున్నట్లు ఆయన వివరించారు. అందుకు సంబంధించిన నియామకాల నోటిఫికేషన్ ఈ రోజు విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు.

## ట్రంప్ కుంపటితో ఆర్థజక రంగం కుదేల

అలజడులు సృష్టిస్తున్న వైసిపి అల్లరిమూకలు

చిల్లర విషయలతో ఆందోళనలతో అరాచకం

నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి ఘాటు విమర్శలు



## ఆత్మహత్యలు కావు.. వ్యవస్థలు చేసిన హత్యలు



### నీట్ విద్యార్థుల ఆత్మహత్యపై రాహుల్ ఆందోళన

### ప్రభుత్వం ఎప్పుడు కళ్లు తెరుస్తుందని ప్రశ్న

నీట్ పరీక్షల రద్దుతో ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థులవి వ్యవస్థలు చేసిన హత్యలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నీట్ పరీక్షలకు సంబంధించిన ఆత్మహత్య ఘటనలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షల కుంభకోణాలు, అవినీతి కారణంగా విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతోందని ఆరోపించారు. సోషల్ మీడియా వేదికగా రాహుల్ గాంధీ పోస్టు పెట్టారు. లఖింపూర్ ఖేరీకి చెందిన 22 ఏళ్ల హృతిక్ మిశ్రా చివరిసారిగా 'నేను ఇకపై

# పోలవరం నిర్వాసితులకు రూ.306 కోట్ల ప్యాకేజీ,

## ఇళ్ల తాళాలు అందించిన సీఎం చంద్రబాబు



పోలవరంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని తెలిపిన సీఎం చంద్రబాబు

నిర్వాసితులకు నాలుగో విడతగా రూ.306 కోట్ల పరిహారం విడుదల

23 నెలల్లో నిర్వాసితులకు రూ.2,250 కోట్లు చెల్లించిన కూటమి ప్రభుత్వం

చంద్రబాబు సీఎం అయ్యాకే తమకు న్యాయం జరుగుతోందన్న నిర్వాసితులు

2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని హామీ

## ప్రజలకు చేరువగా ప్రత్యేక పీజీఆర్ఎస్



ఒక నెల-ఒక గ్రామం-నాలుగు సందర్శనలు కార్యక్రమం

ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రణాళిక

జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

# ఏపీ అంటే 'అడ్వాన్స్‌డ్ ప్రదేశ్'..

ఆంధ్రప్రదేశ్‌ను దేశ రక్షణ రంగ పటంలో అగ్రస్థానంలో నిలుపుతూ, రాష్ట్ర చరిత్రలోనే ఒక చారిత్రక అధ్యాయానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అనంతపురం జిల్లా పుట్టపర్తి వేదికగా శుక్రవారం వేల కోట్ల రూపాయల విలువైన నాలుగు కీలక రక్షణ రంగ ప్రాజెక్టులకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, ఏపీ సీఎం చంద్రబాబుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం కేవలం ఆంధ్రప్రదేశ్‌కే కాకుండా, యావత్ భారత రక్షణ రంగ స్వావలంబన ప్రయాణంలో ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

**చంద్రబాబు విజన్‌పై ప్రశంసల జల్లు** ఈ సందర్భంగా రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత, పాలనా సామర్థ్యంపై ప్రశంసల వర్షం కురిపించారు. "నా సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎందరో నాయకులను చూశాను. కానీ, టెక్నాలజీ పట్ల చంద్రబాబుకు ఉన్న పట్టు, అభివృద్ధి పట్ల ఆయనకున్న నిబద్ధత, భవిష్యత్తును అంచనా వేయగల ఆయన దూరదృష్టి చాలా అరుదుగా కనిపిస్తుంది. ఆయన ఆలోచనలు ఎప్పుడూ చిన్నవిగా ఉండవు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషికి కేవలం భారత్‌లోనే కాకుండా అంతర్జాతీయ వేదికలపైనా ప్రశంసలు దక్కాయి" అని కొనియాడారు. గూగుల్ వంటి బహుళజాతి సంస్థ తన ఏఐ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి ఏపీని ఎంచుకోవడమే చంద్రబాబు సామర్థ్యానికి నిదర్శనమని అన్నారు. "చంద్రబాబు నాయకత్వంలో ఏపీ అంటే ఆంధ్రప్రదేశ్ మాత్రమే కాదు, 'అడ్వాన్స్‌డ్ ప్రదేశ్'గా ఎదుగుతుందన్న పూర్తి విశ్వాసం నాకుంది" అని రాజ్ నాథ్ ధీమా వ్యక్తం చేశారు.

**వేల కోట్ల పెట్టుబడులతో కీలక ప్రాజెక్టులు**

పుట్టపర్తిలో ప్రారంభమైన ప్రాజెక్టుల వివరాలను రాజ్ నాథ్ సింగ్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టులు భారత సైన్యం, వాయుసేన, నౌకాదళం.. ఇలా త్రివిధ దళాల సామర్థ్యాన్ని బలోపేతం చేస్తాయని వివరించారు. 1.అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (గూవీజూా) కేంద్రం: ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (గూణూా) ఆధ్వర్యంలో, రూ.15,000 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఐదో తరం యుద్ధ విమానం 'అమ్కా' ప్రాజెక్టులో భాగంగా రూ.2,000 కోట్లతో కోర్ ఇంటిగ్రేషన్, ఫ్లైట్ టెస్టింగ్ కేంద్రాన్ని పుట్టపర్తిలో ఏర్పాటు చేస్తున్నారు. ఇలాంటి అత్యాధునిక సదుపాయం ప్రపంచంలోనే అతి కొద్ది ప్రదేశాల్లో ఉందని, ఇకపై ఆ జాబితాలో పుట్టపర్తి పేరు చేరనుందని అన్నారు. 2.భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (దీణూా) యూనిట్: రూ.480 కోట్లతో బీడీఎల్ ఏర్పాటు చేయనున్న ఈ కేంద్రంలో అత్యాధునిక అండర్‌వాటర్ సిస్టమ్స్, అటానమస్ అండర్‌వాటర్ వెహికల్స్, నెక్స్ట్ జనరేషన్ టార్పెడోలు తయారు చేస్తారు. ఇది మన నౌకాదళ సామర్థ్యాన్ని, బ్లూ ఎకానమీని బలోపేతం చేస్తుంది. 3.భారత్ ఫోర్జ్ (ఆగ్నేయ) యూనిట్: భారత్ ఫోర్జ్ అనుబంధ సంస్థ అయిన ఆగ్నేయ ఎనర్జిటిక్స్, రూ.1,500 కోట్ల పెట్టుబడితో అధునాతన ఆయుధాల తయారీ కేంద్రాన్ని నెలకొల్పుతోంది. 4. హెచ్ ఎఫ్ సీఎల్ (ఎఖీజూా) ఫ్యూజ్ ప్లాంట్: రూ.1,294 కోట్ల పెట్టుబడితో హిమాచల్ ఫ్యూచరిస్టిక్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్ (ఎఖీజూా) ఆర్టిలరీ షెల్స్, బాంబులకు అవసరమైన ఎలక్ట్రికల్ ఫ్యూజ్‌ల తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది. వీటితో పాటు, 8 డ్రోన్ కంపెనీలు కలిసి కర్నూలులో ఒక 'డ్రోన్ సిటీ'ని ఏర్పాటు చేస్తున్నాయని, భవిష్యత్తులో ఈ ప్రాంతం ప్రపంచ డ్రోన్ హబ్‌గా మారుతుందని రాజ్ నాథ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

**'ఆత్మనిర్భర్ భారత్' దిశగా పయనం** గత పదేళ్లలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో రక్షణ రంగం స్వరూపం పూర్తిగా మారిపోయిందని రాజ్ నాథ్ అన్నారు. "2014లో మన దేశీయ రక్షణ ఉత్పత్తి కేవలం రూ.46,000 కోట్లు. నేడు అది రికార్డు స్థాయిలో రూ.1.54 లక్షల కోట్లకు చేరింది, త్వరలోనే రూ.1.75 లక్షల కోట్లను దాటుతుంది. ఒకప్పుడు రూ.600 కోట్ల లోపు ఉన్న మన రక్షణ ఎగుమతులు, నేడు సుమారు రూ.40,000 కోట్లకు చేరుకున్నాయి. ఇది మన స్వావలంబన ప్రయాణానికి నిదర్శనం" అని ఆయన వివరించారు. ఈ ప్రాజెక్టులు కేవలం రక్షణ రంగానికే పరిమితం కాకుండా, లక్షలాది ఉద్యోగాలు సృష్టించి, ఒక సంపూర్ణ పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేసి, ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. బెంగళూరుకు సమీపంలో ఉన్న ఈ ప్రాంతాన్ని కర్ణాటకతో కలిసి ఒక భారీ 'మిలిటరీ ఇండస్ట్రియల్ కాంప్లెక్స్'గా తీర్చిదిద్దే ప్రణాళికపై ఆలోచించాలని ఆయన చంద్రబాబుకు సూచించారు. దేశ నిర్మాణం అందరి భాగస్వామ్యంతోనే సాధ్యమని, ఈ చారిత్రక కార్యక్రమానికి సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన బృందానికి, రాష్ట్ర ప్రజలకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## పొరుగు రాష్ట్రం నేతతో నన్ను పోల్చవద్దు..

ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న తర్వాత కోలుకున్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం జరిగిన 'జనసేన ఉద్యమి' సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా, గడిచిన కొన్నేళ్లలో తాను ఎదుర్కొన్న రాజకీయ సవాళ్లతో పాటు తీవ్రమైన ఆరోగ్య సమస్యలను తొలిసారిగా వెల్లడించారు. గత ఎన్నికల్లో విజయం తన ఒక్కడిది కాదని, క్షేత్రస్థాయిలో నిబద్ధతతో పనిచేసిన ప్రతి జనసైనికుడు, వీరమహిళ, ఉద్యమిదేనని స్పష్టం చేశారు. పార్టీ భవిష్యత్ నిర్మాణం, భావజాల వ్యాప్తి, ప్రభుత్వంలో జనసేన పాత్ర వంటి కీలక అంశాలపై కార్యకర్తలకు సుదీర్ఘంగా వివరించారు.

**ఆరోగ్య సమస్యలపై తొలిసారిగా స్పందన** గత కొన్నేళ్లుగా తాను తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో పోరాటం చేశానని పవన్ కల్యాణ్ వెల్లడించారు. "ఎన్నికలకు ఏడాది ముందు నుంచి ప్రచారంలో తిరగడం, కరోనా సమయంలో లంగ్ ఇన్ఫెక్షన్ రావడంతో నా ఆరోగ్యం దెబ్బతింది. ఆ ఇన్ఫెక్షన్ ఇప్పటికీ పూర్తిగా తగ్గలేదు. దుమ్ము, ధూళిలో తిరగడం వల్ల సైనస్ ప్రాంతంలో దుమ్ము పేరుకుపోయి గట్టిపడిపోయింది. దీనివల్ల నా గొంతు కూడా చాలాకాలం ఇబ్బంది పెట్టింది. ఒక దశలో కంటి చూపులో కూడా తేడా వచ్చింది. భీమవరంలో కార్యక్రమాన్ని రద్దు చేసుకుని హైదరాబాద్ వెళ్లి చికిత్స తీసుకోవడానికి నెల రోజులు పట్టింది," అని వివరించారు. అభిమానుల ప్రేమ వల్లే తన భుజాలకు గాయాలయ్యాయని పవన్ భావోద్వేగంతో తెలిపారు. "నా రెండు భుజాల్లో కండరాలు తెగిపోయాయి (టేర్). ఎలా జరిగిందని వైద్యులు అడిగితే, మా వాళ్లు ప్రేమతో లాగేశారు అని చెప్పాను. షేక్ హ్యాండ్ ఇచ్చినప్పుడు అభిమానులు ప్రేమతో గట్టిగా లాగడంతో కండరాలు తెగిపోయాయి. మీ ప్రేమతో తెగిన కండరాలను మళ్లీ మీ ప్రేమే బాగుచేస్తుంది," అని అన్నారు. వెన్నెముకలో కూడా 10 నుంచి 11 చోట్ల కంప్రెషన్స్ ఉన్నాయని, క్రీడా నేపథ్యం ఉండటంతో ఆ నొప్పిని తట్టుకోగలుగుతున్నానని తెలిపారు. "లోపల ఎంత నొప్పి ఉందో నాకే తెలియదు. నా పెయిన్ టాలరెన్స్ చాలా ఎక్కువ. అయినా మీ అందరి ఆశీస్సులతో నేను బాగుంటాను" అని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.

**నన్ను ఇతరులతో పోల్చవద్దు** తమిళనాడులో విజయ్ సాధించిన విజయంతో తనను పోల్చవద్దని పవన్ కల్యాణ్ పరోక్ష వ్యాఖ్యలు చేశారు. "పొరుగు రాష్ట్ర నేతలా మీరు కూడా చేసి ఉండాల్సింది అని చాలామంది సందేశాలు పంపుతున్నారు. ఆంధ్రప్రదేశ్ పరిస్థితులు వేరు. అదే పని 2019లో చేస్తే రెండుచోట్లా ఓడించారు కదా అండగా ఉంటానన్న నాయకులంతా ఆ రోజు పారిపోయారు. నాకు పదవి ముఖ్యం అనుకుంటే 2008లోనే ఎంపీగా పోటీ చేసేవాడిని, 2014లోనూ అవకాశం వచ్చింది. కానీ నాకు పార్టీని నిర్మించడం ముఖ్యం" అని స్పష్టం చేశారు.

## ట్రంప్ కుంపటితో ఆర్థ‌ఙక రంగం కుదేల

వైసీపీ నేతలపై నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కర్నూలులో వైసీపీ నేతల ఆందోళనలపై స్పందించారు. రౌడీ మూకల గురించి మాట్లాడాల్సిన అవసరం లేకపోయినా ప్రజాప్రతినిధిగా మాట్లాడుతున్నట్లు తెలిపారు. వైసీపీ నాయకులు చిల్లర ఇష్యూలను పట్టుకొని అల్లరి మూకలతో అలజడులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. కర్నూలులో గురువారం జరిగిన వైసీపీ ఆందోళనలో సగం మందికి పైగా గంజాయి బ్యాచ్, క్రిమినల్ బ్యాక్ గ్రౌండ్ కలిగిన వారే పాల్గొన్నారని తెలిపారు. ఎస్వీ మోహన్ రెడ్డి స్క్రాప్ మనుషులతో మాట్లాడిస్తున్నారని మండిపడ్డారు. బాలు అనే వ్యక్తి అమ్మాయిలను బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు దోచుకున్నాడని తెలిపారు. పోలీసులు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటే వైసీపీ నాయకులు ఇలాంటి వారి కోసం ఆందోళనలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన మంత్రిపై ఏవేవో మాట్లాడుతున్నారని బైరెడ్డి శబరి ఆగ్రహం వ్యక్తం చేశారు. వారు వ్యాపారాలు చేసి కష్టపడి సంపాదించడం తప్పా అని ప్రశ్నించారు. తండ్రి పేరు చెప్పుకొని రాజకీయాల్లోకి వచ్చారని వైసీపీ నేత అంటున్నారని.. జగన్ తండ్రి పేరు చెప్పి రాజకీయాల్లోకి రాలేదా అని ప్రశ్నించారు. గంజాయి బ్యాచ్‌పై నిఘా పెడతామని స్పష్టం చేశారు. ముచ్చుమర్రిలో మైనర్ బాలికను అత్యాచారం చేసి చంపిన వాళ్లు వైసీపీ కార్యకర్తలే అంటూ ఆరోపించారు. బాలికను చంపిన వారిని వైసీపీ నేతలు పరామర్శించి.. తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా తాను శవ రాజకీయం చేయలేదన్నారు. బాలిక శవం కోసం 5 రోజులు గాలించామని.. అప్పుడు వైసీపీ నేతలంతా ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. వైసీపీ నేతలు కాదు...రాక్షసులంటూ విరుచుకుపడ్డారు. రాయలసీమ అభివృద్ధిపై బహిరంగ చర్చకు వైసీపీ నేతలు సిద్ధమా.. తాను సిద్ధం అంటూ ఎంపీ సవాల్ విసిరారు. 'అమ్మాయిలను బ్లాక్ మెయిల్ చేసి వీడియోలు తీసి బెదిరిస్తుంటే పోలీసులు స్పందించడం తప్పా. పోలీసులను లాక్కొచ్చి పనిష్మెంట్ ఇస్తారట.. పోలీసులు అంటే ఏమనుకుంటున్నారు. టీడీపీ ఎవరినీ వదలదు.. మేము తప్పుచేసినా యాక్షన్ తీసుకుంటారు. భూకబ్జాలు చేశారంటున్న వాళ్లు ఆధారాలతో ఎందుకు ముందుకు రాలేదు' అని ఎంపీ బైరెడ్డి శబరి ప్రశ్నించారు.

## ప్రజలకు చేరువగా ప్రత్యేక పీజీఆర్ఎస్

ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడంతో పాటు వారి సమస్యలను తెలుసుకొని, వేగవంతంగా పరిష్కరించే లక్ష్యంతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రతి శుక్రవారం నియోజకవర్గ స్థాయిలో నిర్వహించనున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శుక్రవారం మైలవరం నియోజకవర్గం, జి.కొండూరు మండలం, కుంటముక్కల గ్రామంలో ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమంతో పాటు ఒక నెల-ఒక గ్రామం-నాలుగు సందర్శనలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రతి ఫిర్యాదును పరిశీలించి, నిర్దిష్ట గడువులో పరిష్కరించేందుకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. రెవెన్యూకు సంబంధించి మొత్తం 61 అర్జీలు వచ్చాయి. అదేవిధంగా పంచాయతీరాజ్‌కు 9, వైద్య ఆరోగ్యశాఖ, వ్యవసాయ శాఖలకు మూడు చొప్పున, మత్స్య శాఖకు రెండు అర్జీలు వచ్చాయి. డీఆర్‌డీఏ, పౌర సరఫరాలు, కార్మిక, పోలీసు, గ్రామీణ నీటి సరఫరా శాఖలకు ఒక్కో అర్జీ వచ్చాయి. మొత్తం 83 అర్జీలు రాగా.. ప్రతి అర్జీపైనా ప్రత్యేకంగా దృష్టిసారించి సమస్యలకు సత్వర, నాణ్యమైన పరిష్కారాలను చూపాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలను స్థానికంగానే అధికారుల దృష్టికి తీసుకువచ్చే అవకాశం ఇలాంటి కార్యక్రమాల ద్వారా కలుగుతుందని, భూ సమస్యలు, పింఛన్లు, రేషన్, తాగునీరు, విద్యుత్, గృహాలు, ఉపాధి, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను స్వీకరించి సత్వర పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు సమన్వయ అధికారి జి.జ్యోతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు.

**మక్కజొన్న, ధాన్యం కొనుగోళ్ల నిర్వహణ తరలింపుపై నిమగ్నమైన జిల్లా ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు.**

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, ఎస్పీ డాక్టర్ శబరీష్ ల ప్రణాళిక, సమన్వయంతో ప్రత్యేక చర్యలు.**



**కేసముద్రం, మే 15(నంది పత్రిక):** ప్రభుత్వ సూచనల మేరకు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి ప్రత్యేక అధికారులు మక్కజొన్న 25 కేంద్రాలకు ప్రత్యేక అధికారులు, వరి ధాన్యం కొనుగోలు తరలింపు అంశాలపై క్షేత్రస్థాయిలో 18 మండలాలకు తహశీల్దారులను నియమించగా, గత రెండు మూడు రోజుల నుండి ధాన్యాన్ని తరలింపులో కలెక్టర్, అధికారులందరూ నిమగ్నమై గోదాం, రైస్ మిల్లులకు తరలిస్తున్నారు. కొన్నిచోట్ల రైస్ మిల్లర్లు పోలీస్ సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకొని ముందుకు సాగుతున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసుకొని ధాన్యాన్ని, మక్కలను తరలిస్తున్నారు. శుక్రవారం కేసముద్రం తహశీల్దార్ గుండు వివేక్ సమక్షంలో సిఐ సత్యనారాయణ, ఎస్ఐ క్రాంతి కిరణ్, కేసముద్రం మండల పరిధిలో గల అన్ని రైస్ మిల్లర్లతో తహశీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైస్ మిల్లర్లకు సూచనలు అందజేస్తూ రైస్ మిల్లుకు ధాన్యంతో వచ్చిన లారీలు, వాహనాలను ఎటువంటి ఆలస్యం లేకుండా, ఏరోజు వచ్చిన వాహనాలను అదే రోజు అన్‌లోడ్ చేయాలి. అన్‌లోడింగ్ పూర్తైన అనంతరం సంబంధిత లారీ అక్నాలెడ్జ్‌మెంట్‌ను వారి ఆన్‌లైన్ ఓపిఎంఎస్ పోర్టల్‌లో వెంటనే కన్ఫర్మ్ చేయవలెను. ధాన్యంలో ఏవైనా డిఫెక్టులు గమనించిన యెడల సంబంధిత పిఏసిఎస్ సిఈఓ, సెంటరింగ్ ఇన్‌చార్జ్, తహశీల్దార్ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. సరైన నాణ్యత ప్రమాణాలు పాటించకుండా, తేమశాతం చెక్ చేయకుండా వాహనాన్ని లోడింగ్ చేసి మిల్లుకు పంపిన తర్వాత, మిల్లు వద్ద క్వాలిటీ చెక్ చేశాక అక్కడ ధాన్యం తిరస్కరించబడినచో అట్టి సెంటర్ ఇన్చార్జి పైన కఠిన చర్యలు తీసుకొనబడుననీ హెచ్చరించారు. రైతులతో ధాన్యం డిఫెక్టివ్‌గా ఉన్నదని చర్చించరాదు. సంబంధిత విషయమై కేవలం సిఈఓ, సెంటరింగ్ ఇన్‌చార్జ్ తో మాత్రమే మాట్లాడాలని, ప్రక్రియ వేగవంతంగా, సక్రమంగా జరిగే విధంగా, ఎక్కువ హమాలీ వర్కర్లను వెంటనే ఏర్పాటు చేసుకోవాలని మిల్లర్లకు సూచించారు. ప్రభుత్వ ధాన్యం కొనుగోలు, రవాణా ప్రక్రియ ఎటువంటి ఆలస్యం లేకుండా సజావుగా జరిగే విధంగా సంబంధిత అధికారులకు పూర్తిగా సహకరించాలని కోరారు. వాహనాల డ్రైవర్లు అన్‌లోడింగ్ కొరకు మిల్లుకు వచ్చిన పిదప, వారు అందుబాటులో ఉండకుండా వాహనాన్ని అక్కడే పెట్టి వెళ్తున్నారని, వాహనాల డ్రైవర్లు మిల్లు వద్ద అక్కడే ఉండి అన్లోడింగ్ సమయంలో వారికి సహకరించాలని, అన్లోడ్ సమయంలో లేకపోవడం వలన మిగిలిన వాహనాలకు అంతరాయం కలిగి అన్లోడింగ్ ఇబ్బందిగా మారుతుందని తెలిపారు.



## పోలవరం నిర్వాసితులకు రూ.306 కోట్ల ప్యాకేజీ

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై తమ ప్రభుత్వానికి పూర్తి చిత్తశుద్ధి ఉందని, నిర్వాసితుల సంక్షేమం పట్ల ప్రత్యేక అభిమానంతో ఉన్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పుట్టపర్తి పర్యటన ముగించుకుని అమరావతి వచ్చిన ఆయన, శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో పోలవరం నిర్వాసితులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నిర్వాసితులకు నాలుగో విడతగా రూ.306.61 కోట్ల పరిహారం, పునరావాస (ఆర్ అండ్ ఆర్) ప్యాకేజీని అందించారు. పలువురు లబ్ధిదారులకు ఆర్ అండ్ ఆర్ కాలనీల్లో నిర్మించిన ఇళ్ల తాళాలను అందజేశారు. సర్ ఆర్థర్ కాటన్ జయంతి రోజున నిర్వాసితులకు పరిహారం అందించడం సంతోషంగా ఉందని సీఎం అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 23 నెలల్లో 29,936 మంది నిర్వాసితులకు సుమారు రూ.2,250 కోట్లు చెల్లించామని గుర్తుచేశారు. "ప్రాజెక్టు కోసం భూములిచ్చిన రైతులు నష్టపోకూడదనేదే నా ఆలోచన. అందుకే ప్రత్యేకంగా పోలవరం జిల్లా ఏర్పాటు చేశాం. 2027లో జరిగే పుష్కరాల కంటే ముందే ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం" అని చంద్రబాబు హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్లే పోలవరం ప్రాజెక్టు ఆలస్యమైందని, డయాఫ్రమ్ వాల్ దెబ్బతిందని ఆయన విమర్శించారు. "గత పాలకులు కాంట్రాక్టర్లను మార్చి, అధికారులను మార్చి ప్రాజెక్టును నాశనం చేశారు. మేం మళ్లీ ప్రాజెక్టును గాడిలో పెట్టాం. నిర్వాసితుల్లో ఒక్కరికి కూడా అన్యాయం జరగనివ్వను" అని భరోసా ఇచ్చారు. టెక్నాలజీని ఉపయోగించి గిరిజన ప్రాంతాల్లో ప్రతి కుటుంబ ఆదాయం పెంచుతామని, రంపచోడవరం, పోలవరం నియోజకవర్గాలను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మాట్లాడిన నిర్వాసితులు, చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాకే తమ సమస్యల పరిష్కారంపై నమ్మకం కలిగిందని ఆనందం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో పరిహారంపై ఆశలు వదులుకున్నామని, వరదల సమయంలో కనీస సహాయం కూడా అందలేదని వారు ఆవేదన చెందారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే తమకు మంచి రోజులు వచ్చాయని, పండుగల సందర్భంగా సైతం పరిహారం అందిస్తుండటం సంతోషంగా ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యేలు చిర్రి బాలరాజు, మిరియాల శిరీషా దేవి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మహానందీశ్వర స్వామివారికి భక్తులు విరాళాలు

**మహానంది మే 15 (నంది పత్రిక):**-మహానంది పుణ్యక్షేత్రంకు భక్తులు రూ.50812 విరాళం అందజేశారు.కృష్ణాజిల్లా మోపిదేవి గ్రామానికి చెందిన బ్రుగుమల్లా నాగ మల్లేశ్వరరావు ,లక్ష్మి వేంకట కనక దుర్గ దంపతులు వారి కుమారుడు రాఘవేంద్ర వేంకట సత్యనారాయణలు శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారికి అన్నదానం,శాశ్వత కళ్యాణం,శాశ్వత అభిషేకం,శాశ్వత కుంకుమార్చన,గోశాలకు కలిపి మొత్తం రూ.50,812 విరాళంగా అందజేశారు.దాతలను ఆలయ పర్యవేక్షకుడు సుబ్బారెడ్డి అభినందించి, సంబంధిత బాండ్లు,స్వామివారి ప్రసాదాలు అందజేశారు.




## ఫర్టిలైజర్ దుకాణాలను జాయింట్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

### యూరియా నిల్వలు, విక్రయాల రికార్డులను పరిశీలన

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** రైతులకు నాణ్యమైన ఎరువులు ప్రభుత్వ నిర్ణయించిన ధరలకే అందుతున్నాయా అనే అంశంపై జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ శుక్రవారం కల్లూరు మండలంలోని ఫర్టిలైజర్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.కల్లూరు న్యూ బస్టాండ్ వద్ద ఉన్న పరమేశ్వర ఏజెన్సీతో పాటు లక్ష్మీపురం గ్రామంలోని రాజ్యలక్ష్మి పెస్టిసైడ్స్ అండ్ ఫర్టిలైజర్స్ దుకాణాలను సందర్శించిన జాయింట్ కలెక్టర్, యూరియా ఎరువుల నిల్వలు, విక్రయాల వివరాలు, స్టాక్ రిజిస్టర్లు, కొనుగోలు-అమ్మకాల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే ఎరువులను నిర్ణయించిన ధరలకు విక్రయిస్తున్నారా, ఎక్కడైనా అక్రమ నిల్వలు లేదా అధిక ధరలకు విక్రయాలు జరుగుతున్నాయా అనే అంశాలపై ఆరా తీశారు. స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసి పారదర్శకంగా నిర్వహించాలని దుకాణ నిర్వాహకులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎరువుల సరఫరా సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు, మండల వ్యవసాయ శాఖ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.



## ఉన్నత విద్యారంగం బలోపేతానికి చర్యలు

అసిస్టెంట్ ప్రొఫెసర్లు 1,020.. అసోసియేట్ ప్రొఫెసర్లు 334 పోస్టులు.. ప్రొఫెసర్లు 63, లెక్చరర్లు 104 సహా 279 బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేస్తున్నట్లు వివరించారు. ఈ నియామకాల్లో కాంట్రాక్ట్ ఫ్యాకల్టీకి అదనపు వెయిటేజ్ వర్తింప చేస్తామని లోకేశ్ తెలిపారు. మే 18వ తేదీ నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని చెప్పారు. ఇది ఆంధప్రదేశ్ ఉన్నత విద్యారంగం బలోపేతానికి మరో ముందడుగు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 4,343 పోస్టులకు గాను ప్రస్తుతం 972 మంది మాత్రమే సేవలు అందిస్తున్నారని ఆయన సోదాహరణగా వివరించారు. అకడమిక్ ఎక్సలెన్స్, రీసెర్చ్, ఇన్నోవేషన్‌కు ప్రాధాన్యం ఇస్తున్నట్లు మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఎన్ఏఏసీ, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ మెరుగుదల లక్ష్యంగా ఈ నియామకాలు చేపడుతున్నట్లు చెప్పారు. పారదర్శక, ప్రతిభ ఆధారంగా ఈ నియామక పక్రియ చేపడతామని వివరించారు. వివరాలను వెబ్‌సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని అభ్యర్థులకు మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. మరిన్ని వివరాలు అందులోనే ఉంటాయని మంత్రి నారా లోకేశ్ చెప్పారు. యువత భవిష్యత్తును తీర్చిదిద్దే అవకాశమిదేనని ఆయన అభివర్ణించారు. సమయ పాలనతో ఈ నియామకాలు పూర్తి చేస్తామని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఈ మేరకు మంత్రి లోకేశ్ తన ఎక్స్ ఖాతా వేదికగా వివరాలను వెల్లడించారు.

## ఆత్మహత్యలు కావు..వ్యవస్థలు చేసిన హత్యలు

పోటీ పరీక్షలు రాయను' అని చెప్పిన మాటలను ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీ భావోద్వేగానికి గురయ్యారు. మూడోసారి నీట్ పరీక్ష రాస్తున్న హృతిక్, పరీక్ష రద్దు కావడంతో తీవ్ర మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నాడని పేర్కొన్నారు. అలాగే ఉనీజీలో కూడా నీట్ పరీక్ష రాసిన మరో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడని గుర్తుచేశారు. ఈ ఘటనలు కేవలం ఆత్మహత్యలు కావని, అవినీతి వ్యవస్థ చేసిన హత్యలని రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పరీక్ష చేతిలో విద్యార్థులు ఓడిపోలేదు.. అవినీతి వ్యవస్థ చేతిలో బలయ్యారని అన్నారు. 2015 నుంచి 2026 వరకు దేశవ్యాప్తంగా 148 పరీక్షల కుంభకోణాలు వెలుగుచూశాయని ఆయన ఆరోపించారు. వాటిలో 87 పరీక్షలు రద్దయ్యాయని, దాదాపు 9 కోట్ల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రభావితమైందని పేర్కొన్నారు. ఈ 148 కుంభకోణాల్లో కేవలం ఒక్కరికే శిక్ష పడిందని, సీబీఐ 17 కేసులు, ఈడీ 11 కేసులు నమోదు చేసినప్పటికీ ఎవరూ బాధ్యత వహించలేదని విమర్శించారు. ప్రత్యేకంగా నీట్, ఏఐపీఎంటీ మరియు ఇతర వైద్య ప్రవేశ పరీక్షల్లోనే 15 కుంభకోణాలు జరిగాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ వ్యవహారాల్లో బాధ్యులైన అధికారులు, మంత్రులు రాజీనామా చేయకపోవడం అత్యంత సిగ్గుచేటని అన్నారు. కొందరిని తొలగించినట్లు చూపించి, తిరిగి ఉన్నత పదవుల్లో నియమిస్తున్నారని ఆరోపించారు. మోసానికి సహకరించే వారికి బహుమతులు లభిస్తుండగా, పరీక్షలు రాసే పిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారు అంటూ కేంద్ర ప్రభుత్వంపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రధాని మోడీని ఉద్దేశించి, మీలో జవాబుదారీతనం మేల్కొనడానికి ఇంకా ఎంతమంది హృతిక్‌లు కావాలని ప్రశ్నించారు. విద్యార్థుల బాధ తన బాధ అని, వారి భవిష్యత్తును దోచుకున్న వారు తప్పకుండా సమాధానం చెప్పాల్సి ఉంటుందని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఎంత కాలం పట్టినా సరే, ఎవరినీ వదిలిపెట్టం. ఈ యుద్ధాన్ని మనం కలిసి పోరాడదాం.. మనం గెలుస్తాం అంటూ ధైర్యాన్ని ఇచ్చారు.

## నందిగ్రామ్‌కు రాజీనామా చేసిన సువేందు

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో రెండు సీట్లలో గెలిచిన ఆయన నందిగ్రామ్ అసెంబ్లీ సీటుకు శుక్రవారంనాడు రాజీనామా చేశారు. గెలిచిన మరో నియోజకవర్గం భవానీపూర్‌ను తనవద్దే ఉంచుకున్నారు. నందిగ్రామ్ నియోజకవర్గానికి చేసిన రాజీనామాను స్పీకర్ రతీంద్ర బోస్‌కు సువేందు అందజేశారు. అసెంబ్లీ నిబంధనల ప్రకారం ఎవరైనా రెండు నియోజకవర్గాల్లో గెలిచినప్పటికీ ఒక నియోజకవర్గాన్ని14 రోజుల లోపు వదులుకోవాల్సి ఉంటుంది. పూర్వ మేదినీపూర్ జిల్లాలోని నందిగ్రామ్, సౌత్ కోల్‌కతాలోని భవానీపూర్ నుంచి ఇటీవల సువేందు పోటీ చేశారు. నందిగ్రామ్ నియోజకవర్గంలో టీఎంసీ అభ్యర్థిగా పబిత్ర కర్ పోటీ చేశారు. ఆయనపై సువేందు 9,655 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. భవానీపూర్ నుంచి టీఎంసీ అభ్యర్థిగా ఆ పార్టీ అధినేత్రి, మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పోటీ చేశారు. అయితే సువేందు చేతిలో 15,105 ఓట్ల తేడాతో ఆమె ఓడిపోయారు.

# పూడిక తొలగింపుతో పాతకోట చెక్‌డ్యామ్‌లకు మళ్లీ జీవకళ



## రైతు ఆశలకు ఊపిరిగా కేసీ కెనాల్ నీరు
## కాల్వ శుభ్రపరిచే పనులతో మళ్లీ కళకళలాడనున్న సాగు భూములు
## చిన్న రైతులకు పెద్ద భరోసాగా చెక్‌డ్యామ్‌ల పునరుద్ధరణ
## పాతకోట రైతుల జీవితాల్లో కొత్త ఆశలు నింపుతున్న నీటి ప్రవాహం

**నంద్యాల బ్యూరో, మే15(నంది పత్రిక):-** నంద్యాల జిల్లా పగిడ్యాల మండలంలోని ప్రాతకోట గ్రామండ ఒకప్పుడు వేసవి రాగానే నీటి కొరతతో ఆందోళన చెందే రైతుల ఊరు. ఇప్పుడు మాత్రం పూడికతీత పనులతో మళ్లీ ఆశలతో కళకళలాడుతోంది. కేసీ కెనాల్ నీటిని ఆధారంగా చేసుకుని సాగు సాగించే ఈ గ్రామ రైతుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నాయి పునరుద్ధరణ పనులు. లక్ష్మాపురం గ్రామపంచాయతీకి మజారా గ్రామంగా ఉన్న ప్రాతకోట ప్రస్తుతం ప్రత్యేక గ్రామపంచాయతీగా అభివృద్ధి చెందింది. వ్యవసాయమే ప్రధాన ఆధారంగా జీవించే ఈ గ్రామ ప్రజలు వరి, వేరుశనగ, మొక్కజొన్న వంటి పంటలను అధికంగా సాగు చేస్తుంటారు. గ్రామం సమీపంలోని నేలగాని పెద్దవంక కాల్వ లక్ష్మాపురం వద్ద ప్రారంభమై ప్రాతకోట మీదుగా ప్రవహిస్తూ మూడు చెక్‌డ్యామ్‌లను నింపి చివరకు కృష్ణా నదిలో కలుస్తుంది. సుమారు 8 కిలోమీటర్ల పొడవునా ప్రవహించే ఈ కాల్వ ప్రాతకోట రైతులకు జీవనాడిగా నిలుస్తోంది. ఈ కాల్వ ద్వారా నిండే చెక్‌డ్యామ్‌లలోని నీరు సుమారు 40 ఎకరాల భూమికి సాగునీటిని అందిస్తోంది. ముఖ్యంగా ఒక ఎకరం చొప్పున చిన్నచిన్న భూములు కలిగిన రైతులకే ఇది ప్రధాన ఆధారం. కొందరు మోటార్ల సహాయంతో, మరికొందరు చిన్న కాలువలు తీసుకుని తమ పొలాలకు నీటిని మళ్లించుకుంటూ పంటలను సాగు చేస్తున్నారు. సాగునీరు అందుబాటులో ఉండటంతో రైతుల ఆర్థిక పరిస్థితులు కూడా మెరుగుపడుతున్నాయి. అయితే గత రెండేళ్లుగా కాల్వలో పూడిక పేరుకుపోవడంతో నీటి ప్రవాహం సాఫీగా సాగలేదు. ఫలితంగా చెక్‌డ్యామ్‌లు పూర్తిస్థాయిలో నిండక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పంటల సాగు తగ్గిపోవడంతో పాటు పశువులకు తాగునీటి సమస్య కూడా ఏర్పడింది. రైతుల ఇబ్బందులను సమయానికి గుర్తించిన జిల్లా యంత్రాంగం తక్షణమే చర్యలకు దిగింది. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గారి ప్రత్యేక చొరవతో రూ.5.16 లక్షల వ్యయంతో కాల్వ పూడికతీత పనులు వేగవంతంగా చేపట్టారు. గత నాలుగు వారాలుగా నిరంతరంగా సాగుతున్న ఈ పనులతో కాల్వ పూర్తిస్థాయిలో శుభ్రపడి, నీటి ప్రవాహం మళ్లీ సజావుగా పునరుద్ధరించబడుతోంది. దీంతో సాగునీటి సమస్యలు తొలగి పంటలకు మేలు జరుగుతుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంతాల్లో చిన్న నీటివనరుల పునరుద్ధరణ రైతులకు ఎంతో మేలు చేస్తుంది. పూడికతీత పనుల ద్వారా చెక్‌డ్యామ్‌లు పూర్తిస్థాయిలో నిండితే సాగునీరు మాత్రమే కాదు, భూగర్భ జలాల మట్టం కూడా పెరుగుతుంది. చిన్న రైతులకు ఇది పెద్ద బలంగా మారుతుంది. ప్రభుత్వం రైతు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ఇలాంటి పనులను నిరంతరం చేపడుతోంది" అని తెలిపారు. పూడికతీత పనులు పూర్తయిన తర్వాత చెక్‌డ్యామ్‌లు మళ్లీ నీటితో కళకళలాడతాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పంటలకు సమృద్ధిగా నీరు అందడమే కాకుండా పశువులకు తాగునీరు, వ్యవసాయ అవసరాలకు అవసరమైన నీటి నిల్వలు అందుబాటులో ఉంటాయని చెబుతున్నారు."ముందు నీళ్లు సరిగా రాక పంటలు ఎండిపోయేవి. ఇప్పుడు కాల్వ శుభ్రం చేస్తుండటంతో మళ్లీ మంచి రోజులు వస్తాయని నమ్మకం వచ్చింది" అని రైతులు ఆనందంగా చెబుతున్నారు. ఒక చిన్న కాల్వడ మూడు చెక్‌డ్యామ్‌లుడ నలభై ఎకరాల సాగుడ కానీ వాటి వెనుక వందలాది ఆశలు, రైతు కుటుంబాల భవిష్యత్తు దాగి ఉంది. ప్రాతకోటలో జరుగుతున్న ఈ పూడికతీత పనులు కేవలం అభివృద్ధి కార్యక్రమం మాత్రమే కాదుడ గ్రామీణ రైతు జీవితాల్లో నమ్మకాన్ని తిరిగి నింపుతున్న నిజమైన విజయగాథ.



# రామాపురం, లింగాపురం రోడ్డు నిర్మాణాలకు గ్రహణం





**బండి ఆత్మకూరు నంది పత్రిక మే 15:** బండి ఆత్మకూరు మండలం పరిధిలో ఉన్న రామాపురం గ్రామ రోడ్డు నిర్మాణానికి గ్రహణం పట్టుకుంది. గత పుష్కర కాలం నుండి ఈ రోడ్డు నిర్మాణానికి నోచుకోవడం లేదు. బండి ఆత్మకూరు నుండి రామాపురం గ్రామం వరకు మూడు కిలోమీటర్ల మేరకు ఆర్ అండ్ బి అధికారులు చాలాకాలం క్రితం తారు రోడ్డు నిర్మించడం జరిగింది. రామాపురం గ్రామం నుండి ప్రజలందరూ నిత్యం బండి ఆత్మకూరు నంద్యాల ప్రాంతాలకు వస్తూ వెళుతుంటారు. ఖరీఫ్ రబీ సీజన్లో రామాపురం రైతులు ధాన్యాన్ని ఈ రోడ్డు ద్వారా ట్రాక్టర్లు, లారీల ద్వారా తరలిస్తూ ఉంటారు. ప్రస్తుతం ఈ రోడ్డు పరిస్థితి అధ్వానంగాను దారుణంగాను తయారైంది. వేసవి కాలంలో అయితే ప్రజలు ఎలాగోలా ప్రయాణం చేస్తూ ఉంటారు. వర్షాకాలంలో వారి పరిస్థితి దారుణంగా ఉంటుంది. ఎగుడుదిగుడు గుంతలతో, కంకర తేలిపోయి, రోడ్డు చీలికలు ఏర్పడడంతో, ప్రజలు నానా ఇబ్బందులు అవస్థలు పడుతున్నారు. ద్విచక్ర వాహనదారులు ఈ రోడ్డుపై ప్రయాణం చేస్తున్న సమయంలో వారు పడుతున్న ఇబ్బందులు అన్ని ఇన్ని కావు. రామాపురం గ్రామం నుండి లింగాపురం గ్రామం వరకు ఉన్న మూడు కిలోమీటర్ల రోడ్డుకు కూడా ఇదే విధంగా తయారయింది. ఎగుడు, దిగుడు గుంతలతో రోడ్డు పరిస్థితి అస్తవ్యస్తంగా తయారైంది. రెండు గ్రామాలకు సంబంధించిన ఈ రోడ్డు నిర్మాణాలను ఎప్పుడు ప్రారంభిస్తారా అని రెండు గ్రామాల ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. పది రోజుల క్రితం శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఓ వివాహ కార్యక్రమానికి రామాపురం గ్రామానికి రావడం జరిగింది. రోడ్డు నిర్మాణం గురించి గ్రామస్తులు కానీ నాయకులు కానీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని రాకపోవడం విచారించదగ్గ విషయం. అసలు ఈ రెండు గ్రామాలకు నూతన రోడ్లు వేస్తారా లేదా అన్న విషయానికి ఆర్ అండ్ బి అధికారులు సమాధానం చెప్పాల్సి ఉంది.

# ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలి




## అంగన్‌వాడీ కేంద్రాల నుండి 1వ తరగతిలో చేరికల కోసం డోర్-టు-డోర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు నంది పత్రిక బ్యూరో.....**ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మండల విద్యాశాఖ అధికారులను, హెడ్ మాస్టర్ లను ఆదేశించారు. శుక్రవారం పాఠశాలలో విద్యార్థుల నమోదు అంశం పై మండల విద్యాశాఖ అధికారులతో, హెడ్ మాస్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1 నుండి 10వ తరగతి వరకు విద్యార్థుల నమోదును పెంచడానికి లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందని, వాటిని సాధించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా అంగన్‌వాడీ కేంద్రాల నుండి 1వ తరగతికి, అలాగే 5వ తరగతి నుండి 6వ తరగతికి విద్యార్థుల మార్పిడి ఆశించిన స్థాయిలో లేదన్నారు. దీనిపై ప్రత్యేక దృష్టి సారించి ఈ విషయంలో పురోగతి తీసుకొని రావాలన్నారు..అంగన్‌వాడీ కేంద్రాల నుండి 1వ తరగతిలో విద్యార్థుల చేరికలు పెంచేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని, ఉపాధ్యాయులు స్వయంగా ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన బోధన అందుబాటులో ఉన్నాయని వివరించి తల్లిదండ్రులను ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించేందుకు ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు సమర్థవంతంగా బోధిస్తున్నారని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలే అంగీకరిస్తున్నాయని, ఇదే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కలెక్టర్ సూచించారు. కాబట్టి, ప్రతి ఒక్కరూ చురుగ్గా పాల్గొని నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను 1 నుండి 10వ తరగతి వరకు నమోదు 2,55,000 ఉంటే, ఈసారి 10% పెంచి 2,81,000 లక్ష్యంగా ఇచ్చారన్నారు. అందులో భాగంగా ఇప్పటికే 2,36,000 వరకు సాధించాం అన్నారు. ఇంకా 45,000 నమోదు చేయాల్సి ఉందన్నారు. 45,000 లో తరగతుల వారీగా మార్పును గమనిస్తే, 5వ తరగతి నుండి 6వ తరగతికి వెళ్లే దగ్గర ఎక్కువ గ్యాప్ కనిపిస్తోందన్నారు. మిగిలిన తరగతుల్లో 80% నుండి 90% వరకు సాధించినప్పటికీ, 5 నుండి 6వ తరగతికి మాత్రం కేవలం 56% మాత్రమే సాధించగలిగాం అన్నారు. అంటే 17,595 మందిని 5 నుండి 6వ తరగతికి పంపాము, ఇంకా 13,510 మంది మిగిలిపోయారన్నారు. పెండింగ్ బ్యాలెన్స్‌ను పూర్తి చేయాలంటే, ప్రైమరీ టీచర్లు ప్రతి విద్యార్థి యొక్క మరియు ఆధార్ వివరాలను అందించాలన్నారు. ఎంఈఓ లందరూ ఈ విషయంలో శ్రద్ధ వహించి, ఈ ప్రక్రియను ఈరోజు లోపే పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ లో డిఈఓ సుధాకర్, డిప్యూటీ డిఈఓ లు, మండల విద్యాశాఖ అధికారులు, హెడ్ మాస్టర్ లు పాల్గొన్నారు.



# అమర జవాన్ కుటుంబానికి అండగా నిలిచిన కంచి పరమేశ్వర రెడ్డి



**మద్రిపాడు మే 15నంది పత్రిక :** దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తూ అకాల మరణం పొందిన మద్రిపాడు మండలం సింగనపల్లి గ్రామానికి చెందిన సి.ఆర్.పీ.ఎఫ్ జవాన్ నూకంరెడ్డి శేఖర్ రెడ్డి కుటుంబాన్ని సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రి నిత్యాన్నదాత కంచి పరమేశ్వర రెడ్డి పరామర్శించారు.వీర జవాన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆయన,కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.అనంతరం కుటుంబానికి అండగా ఉండాలనే ఉద్దేశంతో రూ.20,000ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కంచి పరమేశ్వర రెడ్డి మాట్లాడుతూ దేశ భద్రత కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవలందించే సైనికుల త్యాగం ఎన్నటికీ మరువలేనిదని,వీర జవాన్ ఆకస్మిక మరణం ఎంతో బాధాకరమని,దేశ రక్షణ విధులలో ఉంటూ ప్రాణాలర్పించిన సైనికుల కుటుంబాలకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గొట్టి గుండాల బుజ్జి రెడ్డి,రాంపల్లి ప్రసాద్ రెడ్డి,శంకర్ రెడ్డి,టీచర్ రవీంద్ర రెడ్డి తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంధన పొదుపుపై అవగాహన కల్పిస్తూ ఆదర్శంగా నిలిచిన .... కర్నూలు ఒకటవ పట్టణ సీఐ జి. మారుతి శంకర్ .



**కర్నూలు నంది పత్రిక బ్యూరో...** ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ తదితర ఇంధన ధరలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో ఇంధన పొదుపు అత్యంత అవసరంగా మారిందని కర్నూలు ఒకటవ పట్టణ సీఐ జి. మారుతి శంకర్ పేర్కొన్నారు.దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రులు కూడా ఇంధన పొదుపు చర్యలకు మద్దతుగా తమ కాన్వాయ్‌ల వాహనాల సంఖ్యను తగ్గిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రజల్లో ఇంధన పొదుపుపై అవగాహన కల్పించేందుకు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూలు ఒకటవ పట్టణ సీఐ జి. మారుతి శంకర్ తన నివాసం నుండి కర్నూలు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ వరకు నడిచి వెళ్లి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా కర్నూలు ఒన్ టౌన్ సిఐ మారుతి శంకర్ మాట్లాడుతూడఇంధన పొదుపు ప్రతి పౌరుడి బాధ్యత అని ప్రతి ఒక్కరు చిన్నచిన్న జాగ్రత్తలు తీసుకుంటే సమాజానికి, దేశానికి ఎంతో మేలు జరుగుతుందని, అవసరం లేని వాహన వినియోగాన్ని తగ్గించాలన్నారు.



# పరిసరాల శుభ్రత- ఆరోగ్యానికి భద్రత డాక్టర్ పి. శశివర్ధన్ రెడ్డి



**బద్వేల్, మే 15 (నంది పత్రిక ):**పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం వలన ఆరోగ్యంగా ఉండవచ్చని, మలేరియా సబ్ యూనిట్ అధికారి బ్రాహ్మజీ అన్నారు.బద్వేల్ మున్సిపాలిటీ పరిధి,తొట్టిగారిపల్లి నందు శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం జరిగింది. వైద్య సిబ్బంది ప్రతి ఇంటిని లార్వా, ఫీవర్ సర్వే నిర్వహించారు. దోమలు వ్యాప్తి చెందకుండా లార్వా ను ఏ విధంగా ఉంటుందో, లార్వాను ఎలా అంతమొందించాలో, డాక్టర్ పి. శశివర్ధన్ రెడ్డి మరియు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ వెంగయ్యలు వివరించడం జరిగింది. దోమల వలన చికెన్ గున్యా, డెంగ్యూ, మలేరియా, బోదకాలు లాంటి ప్రమాదకరమైన జబ్బులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఎక్కడ అవసరమైతే అక్కడ మెడికల్ క్యాంపులను నిర్వహించి, ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తున్నామన్నారు. ప్రత్యేకంగా కుళాయిలు, పైపు లీకేజీ పై దృష్టి పెట్టమన్నారు. లీకేజీలు ఉన్నచోట పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి యుద్ధ ప్రాతిక పదిన తయారు చేయించి, స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదేవిధంగా శనివారం జాతీయ డెంగ్యూ దినోత్సవ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టిగారిపల్లి నందు ఐఇసి కార్నర్ ఏర్పాటు చేసి, ప్రజలకు దోమ కాటు వలన వచ్చు అంటువ్యాధులను గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ జనార్ధన్ రావు, ఈశ్వరమ్మ ,ఆశ సుజాత అధిక మొత్తంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## నంబర్ ప్లేట్ లేని ద్విచక్రవాహనాల పై ప్రత్యేక డ్రైవ్.

### 30 వాహనాలకు జరిమానా.



**కర్నూలు నంది పత్రిక బ్యూరో...**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు నంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాల పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. 30 వాహనాలకు జరిమానాలు విధించారు. కర్నూలు నగరంలో నంబర్ ప్లేట్ లేని ద్వి చక్ర వాహనాల పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. కర్నూలు ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్ ఆధ్వర్యంలో కర్నూలు ట్రాఫిక్ పోలీసు సిబ్బంది విస్తృత తనిఖీలు చేపట్టారు.ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా మొత్తం 30 ద్విచక్ర వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. మోటార్ వాహనాల చట్టం ప్రకారం వారికి జరిమానాలు విధించారు.కొత్త నంబర్ ప్లేట్లను అమర్చేలా చర్యలు తీసుకున్నారు.ఈ సందర్భంగా కర్నూలు ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్ వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై ప్రత్యేక అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహన పత్రాలను కలిగి ఉండాలని మరియు వాహానాలకు నంబర్ ప్లేట్లు స్పష్టంగా ఉంచాలని సూచించారు.నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## ఆరోగ్యశ్రీ పథకానికి పాతరేస్తున్న ప్రవేట్ హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోవాలి ఏఐవైఎఫ్



**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** ఆరోగ్యశ్రీ పథకానికి పాతరేస్తున్న ప్రవేట్ కార్పొరేట్ హాస్పిటల్ లపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ కార్యాలయ డిఎంయు మాధవి కి వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, నగర అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు, బిసన్న, నగర నాయకులు చంటి అఖిల్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా శ్రీనివాసులు, బిసన్న లు మాట్లాడుతూ కర్నూల్ నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆరోగ్యశ్రీ నెట్వర్క్ హాస్పిటల్ లో పేద ప్రజలు ఆరోగ్యశ్రీ కింద అడ్మిషన్ అయినప్పటికీ సర్జరీ చేయాలంటే ఒక్కో సర్జరీకి ఒక్కో రేటు వసూలు చేస్తూ పేద ప్రజలను దోచుకుంటూ ఆరోగ్యశ్రీ పథకానికి పాతరేస్తున్నారని ఇలాంటి వాటిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మొదట వైద్యం కోసం వచ్చే ప్రజల నుండి ఆరోగ్య శ్రీ ద్వారా ఉచితంగా వైద్య సేవలు చేస్తామని అడ్మిషన్ తీసుకున్న తర్వాత అనేక కారణాలు చెబుతూ ఆరోగ్య శ్రీ ద్వారా వచ్చే నిధులు ఏమాత్రం సరిపోవని హాస్పిటల్స్ స్థాయిని బట్టి చేసే సర్జరీని బట్టి 30 వేల నుండి మూడు లక్షల వరకు ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్ వసూలు చేస్తున్నాయని ఇది అన్ని హాస్పిటల్లో జరుగుతున్న బహిరంగ రహస్యమని దీనిపైన ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ ఎందుకు చర్యలు తీసుకోలేకపోతున్నారని వారి ప్రశ్నించారు ? ఆరోగ్యశ్రీ ద్వారా అడ్మిషన్ పొందిన పేషెంట్ కు ఉచితంగా మందులు, టెస్టులు నిర్వహించి, అవసరమైన సర్జరీలు చేసి, తిరిగి ప్రయాణానికి చార్జ్ ఇచ్చి పంపించాలని నిబంధన ఉన్నప్పటికీ ఆ నిబంధనలు ఏ ఒక ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్ పాటించకపోవడమే కాకుండా ఆరోగ్యశ్రీ ద్వారా వచ్చే సర్జికల్ పరికరాలు నాణ్యతగా ఉండవంటూ వాటిని ఉపయోగిస్తే మీరు తరచూ అనారోగ్యానికి గురవుతారని పేషెంట్లను భయభ్రాంతులకు గురిచేస్తూ నాణ్యమైనది కావాలంటే అదనంగా డబ్బులు చెల్లించాలని మీరు చెల్లించిన డబ్బులకు ఎలాంటి రసీదు ఇవ్వము అని మీరు డబ్బులు చెల్లించిన విషయం బయటకు చెబితే మరొక్కసారి మా హాస్పిటల్ లో మీకు వైద్యం అందించమని తెగేసి చెబుతున్నారని కావున ఇలాంటి వాటిపై చర్యలు తీసుకొని పేద మధ్యతరగతి ప్రజలకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్యం అందే విధంగా చర్యలు తీసుకోవాలని, ఆరోగ్యశ్రీ నిబంధనలను పాటించని హాస్పిటల్ లో గుర్తింపును రద్దు చేయాలని ఏఐవైఎఫ్ గా డిమాండ్ చేశారు

## పత్తికొండ రెవెన్యూ డివిజన్ సమస్యల పరిష్కారానికి దశలవారీ చర్యలు తీసుకోవాలి

### డీసీసీ అధ్యక్షులు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ



**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** నూతనంగా పత్తికొండ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన ఒబులేసు ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, పత్తికొండ నియోజకవర్గ ఇంచార్జి అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తికొండ రెవెన్యూ డివిజన్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు రెవెన్యూ సంబంధిత సమస్యలను ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలియజేశారు. దేవనకొండ మండలం పొట్లపాడు గ్రామ వంతెన నిర్మాణం మరియు పత్తికొండ ప్రధాన రహదారి వెడల్పు వంటి సమస్యలు వారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ముఖ్యంగా భూ సమస్యలు, పట్టాదారు పాస్‌బుక్లు, సర్వే పెండింగ్ అంశాలు, ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ సేవల్లో జాప్యం వంటి సమస్యలను చర్చించి, వాటిని దశలవారీగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అలాగే ప్రజలకు పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించే దిశగా అధికారులు కృషి చేయాలని కోరినట్లు ఆయన పేర్కొన్నారు.

## ఎవరూ చూడని పెను సునామీ...

## కుతుబ్ మినార్ కన్నా ఆరు రెట్లు ఎత్తు!

గతేడాది అలాస్కాలో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన సునామీలలో ఒకటి సంభవించింది. మన దేశంలోని కుతుబ్ మినార్ (72.5 మీటర్లు) కంటే ఆరు రెట్లు అధికంగా, అంటే 481 మీటర్ల ఎత్తున రాకాసి అలలు విరుచుకుపడ్డాయి. అయితే, ఈ భారీ విపత్తును ఆ సమయంలో ఎవరూ గమనించకపోవడం, ఆలస్యంగా శాస్త్రవేత్తల పరిశోధనలో ఈ భయానక వాస్తవాలు వెలుగులోకి రావడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. వివరాల్లోకి వెళితే, 2025 ఆగస్టు 10వ తేదీన ఆగ్నేయ అలాస్కాలోని ట్రేసీ ఆర్మ్ ఫియార్డ్ అనే ఇరుకైన సముద్ర మార్గంలో ఈ ఘటన చోటుచేసుకుంది. సౌత్ సాయర్ హిమానీనదం సమీపంలో ఉన్న ఒక పర్వతం నుంచి సుమారు 64 మిలియన్ ఘనపు మీటర్ల భారీ కొండచరియ ఒక్కసారిగా విరిగిపడింది. ఈ ప్రభావంతో సముద్రంలో భారీ కదలిక ప్రభావంతో, నీరు ఆకాశమంత ఎత్తుకు ఎగిసిపడింది. గంటకు 250 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించిన ఈ మెగా సునామీ, అలాస్కా చరిత్రలో 1958 తర్వాత నమోదైన రెండో అతిపెద్ద సునామీగా శాస్త్రవేత్తలు గుర్తించారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం





## ప్రతి శుక్రవారం నియోజకవర్గ స్థాయి పీజీఆర్ఎస్ నిర్వహణ

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

**కర్నూలు, నంది పత్రిక బ్యూరో....** ప్రజల సమస్యల సత్వర పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలో పీజీఆర్ఎస్ ను నిర్వహించి ప్రజల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు.శుక్రవారం పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరితారెడ్డి ప్రజల నుండి ఫిర్యాదులు, వినతిపత్రాలు స్వీకరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను శ్రద్ధగా విని సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నిర్వహించిన కలెక్టర్ కాన్ఫరెన్స్‌లో ఇచ్చిన ఆదేశాల మేరకు జిల్లాలో ప్రతి శుక్రవారం నియోజక వర్గ స్థాయి పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగానే ఈరోజు మొదటగా పాణ్యం నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు హాజరవుతున్నారని, ఇది జిల్లా పరిపాలనపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనమని తెలిపారు. అయితే మండల స్థాయిలోనే పరిష్కరించాల్సిన అనేక సమస్యలు జిల్లా స్థాయికి వస్తున్న నేపథ్యంలో ప్రజలకు మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో నియోజకవర్గ స్థాయిలోనే ఈ ప్రత్యేక గ్రీవెన్స్ వ్యవస్థను ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ప్రజలు జిల్లా కేంద్రానికి వచ్చే అవసరం లేకుండా ఈ కార్యక్రమం దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రజల సమస్యలను స్థానికంగానే వేగంగా పరిష్కరించేలా అధికారులు పనిచేయాలని సూచించారు. ఒకవేళ సమస్య పరిష్కారం అయ్యే అవకాశం లేకపోతే ఎందుకు సాధ్యం కాదో స్పష్టంగా ప్రజలకు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. ఇలా పారదర్శకంగా వ్యవహరించడం ద్వారా ప్రజలు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదన్నారు. ప్రజలు తరచూ "అధికారులు స్పందించడం లేదు", "అధికారులు అందుబాటులో లేరు" అనే ఫిర్యాదులు రాకుండా ప్రజలకు అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని సూచించారు. సమస్య పరిష్కారం అవుతుందా లేదా, కాకపోతే ఎందుకు సాధ్యం కాదనే విషయాలను స్పష్టంగా వివరించాలని తెలిపారు. అలా చేయడం ద్వారా మధ్యవర్తుల చేత మోసపోయే ఘటనలు కూడా తగ్గుతాయని పేర్కొన్నారు. కొన్ని సమస్యలు జిల్లా స్థాయిలోనే పరిష్కరించగలమని, మరికొన్ని సమస్యలు పై స్థాయిలో ఉంటాయని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా రోడ్లు, వంతెనలు, భారీ ఆర్థిక వ్యయంతో కూడిన అభివృద్ధి పనులు వంటి అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బడ్జెట్ మంజూరు అయిన వెంటనే అమలు చేస్తామని చెప్పారు. అందువల్ల ప్రజల సమస్యలపై అధికారులు స్పష్టతతో స్పందించాలని, "ఎందుకు సాధ్యం కాదు" అనే విషయాన్ని కూడా బాధ్యతగా వివరించాలని కలెక్టర్ సూచించారు.

**ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం చూపడమే లక్ష్యం నియోజకవర్గ స్థాయిలో పీజీఆర్ఎస్ నిర్వహణకు సీఎం ప్రత్యేక దృష్టి** పాణ్యం నియోజకవర్గం శాసనసభ్యులు గౌరు చరితారెడ్డి ఈ సందర్భంగా పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ ప్రతి సోమవారం కలెక్టరేట్ మరియు మండల స్థాయిలో పీజీఆర్ఎస్ కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతుందని పేర్కొన్నారు. అలాగే ప్రతి శుక్రవారం నియోజకవర్గ స్థాయిలో గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహిస్తూ ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలో నాలుగు వారాల పాటు నిర్వహించి ప్రజలకు మంచి పరిపాలన అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. అందులో భాగంగా జిల్లాలో మొట్టమొదటిసారిగా పాణ్యం నియోజకవర్గాన్ని ఎంపిక చేసి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ కి ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ముఖ్యమంత్రి ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని, "ఎన్ని సమస్యలు వచ్చాయి?" అని కాకుండా "ఎన్ని సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం అయ్యాయి?" అనే అంశంపైనే ప్రభుత్వం సమీక్ష చేస్తోందన్నారు. కొన్ని నియోజకవర్గాల్లో 70 నుంచి 75 శాతం సమస్యలు పరిష్కారం అయినప్పటికీ మిగిలిన 25 శాతం ఎందుకు పరిష్కారం కాలేదని ముఖ్యమంత్రి స్వయంగా ఆరా తీస్తున్నారని చెప్పారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ కావాలనే లక్ష్యంతోనే నియోజకవర్గ స్థాయిలో పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రతి ఫిర్యాదును బాధ్యతగా తీసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరించే దిశగా అధికారులు పనిచేయాలని సూచించారు.పాణ్యం నియోజకవర్గంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో 300కు పైగా అర్జీలు అందాయని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి తెలిపారు. కాలనీలు, డ్రైనేజీ, తాగునీరు, రహదారులు, పెన్షన్లు, రెవెన్యూ మరియు ఆన్‌లైన్ నమోదు సమస్యలను ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని, అధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. వచ్చే శుక్రవారం కూడా ఇదే విధంగా పీజీఆర్ఎస్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్.డి. వో (ఇంచార్జి) అనురాధ, కర్నూలు మున్సిపల్ కమిషనర్ చల్ల ఓబులేసు జెడ్పి సీఈఓ రమణారెడ్డి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.






# అమర జీవి కామ్రేడ్ నక్కి రామన్న 36వ వర్ధంతి ఘన నివాళి



**నంద్యాల ప్రతినిధి. మే 15 . (నంది పత్రిక ):**కమ్యూనిస్టు భూ పోరాటయోధుడు.. అమరజీవి కామ్రేడ్ నక్కి రామన్న 36వ వర్ధంతి సందర్భంగా సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ కార్యాలయం నందు ఆయన చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించడం జరిగిందని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ .సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు జి నాగరాముడు పాల్గొన్నారు.డోన్ నియోజకవర్గం ప్రజలు రెండు ప్రధాన ముఠా రాజకీయ నాయకుల మధ్య నలిగిపోతున్న తరుణంలో "కారుచీకటిలో కాంతిరేఖ" వలె సిపిఐ ఆవిర్భవించింది. కటారు కొండ గ్రామంలో అణగారిన వర్గాల, మైనార్టీల, దళితుల స్వేచ్ఛ కోసం ఎర్రజెండాను చేతబట్టి కామ్రేడ్ నక్కి రామన్న ఆ గ్రామాన్ని విముక్తి చేయడంలో రాజీలేని పోరాటం నిర్వహించి తన ప్రాణాలను 1990 మే 15న అర్పించారని కొనియాడారు.కామ్రేడ్ నక్కి రామన్న డోన్ తాలూకా సిపిఐ కార్యదర్శిగా పనిచేస్తూ గ్రామగ్రామాన తిరిగి కమ్యూనిస్టు పార్టీని స్థాపించి రైతాంగ, వ్యవసాయ కార్మికుల, యువజన, విద్యార్థి సంఘాలను బలోపేతం చేసి వెనుకబడిన, మైనార్టీ, దళిత, గిరిజనులకు అండగా నిలబడి భూమిలేని నిరుపేదల కోసం "దున్నేవాడికే భూమి" నినాదంతో భూస్వామ్య పెత్తందారుల చేతుల్లో ఉన్న భూములను పంచేందుకు భూ పోరాటం చేసి పేదలకు దక్కించి విజయం సాధించారు. అప్పటివరకు అభివృద్ధికి నోచుకోని పేదలకు ఇండ్ల స్థలాలు, పక్కా ఇళ్ళు, పెన్షన్లు, గ్రామాల్లో రోడ్ల నిర్మాణం, త్రాగునీరు తదితర మౌలిక సౌకర్యాల కోసం కృషి చేశారు.కామ్రేడ్ నక్కి రామన్న తాలూకాలో పార్టీని విస్తరించేందుకు కృషి చేస్తూనే కటారు కొండ గ్రామ సర్పంచ్ గా 7 సంవత్సరాలకు పైగా పనిచేసి గ్రామ అభివృద్ధి కోసం విశేషమైన కృషి చేసి నేడు జరుగుతున్న గ్రామ అభివృద్ధికి ఆనాడే బాటలు వేశారు. అందుకే కామ్రేడ్ నక్కి రామన్న మరణించి 36 సంవత్సరాలు గడిచినా నేటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు.ఎర్రజెండా బిడ్డగా ఈ దేశంలో దోపిడీలేని సోషలిస్టు సమాజ నిర్మాణమే లక్ష్యంగా పనిచేసిన కామ్రేడ్ నక్కి రామన్నను, పార్టీకి ప్రజలకు చేసిన ఆయన సేవలను స్మరించుకుని ఈ దేశంలో మార్పు కోసం ఆయన కలలుగన్న సమసమాజ నిర్మాణమే లక్ష్యంగా అంకితం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు డి శ్రీనివాసులు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శశిధర్,సిపిఐ నాయకులు,ఓబయ్య. రామయ్య,రాజేంద్ర,గోకారి తదితరులు పాల్గొన్నారు.

## మిల్లీనియా ఫండ్ తొలి అడుగు..

## హైదరాబాద్ ప్రాజెక్టుపై భారీ పెట్టుబడి!

హైదరాబాద్ నగర రియల్ ఎస్టేట్ రంగంలోకి మరో భారీ పెట్టుబడి వచ్చింది. వైట్‌బోర్డ్ అడ్వైజరీ అండ్ మేనేజ్‌మెంట్, ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ కాసాగ్రాండ్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన 'మిల్లీనియా డబ్ల్యూబీ యీల్డ్ ఫండ్' తన తొలి పెట్టుబడిని హైదరాబాద్‌లో ప్రకటించింది. నగరంలోని ఓ కీలకమైన విల్లా ప్రాజెక్టు అభివృద్ధి కోసం ఈ ఫండ్ రూ. 41 కోట్లు కేటాయించింది. ఈ ప్రాజెక్టు ద్వారా భవిష్యత్తులో సుమారు రూ. 400 కోట్ల రెవెన్యూను అంచనా వేస్తున్నారు.

మిల్లీనియా డబ్ల్యూబీ యీల్డ్ ఫండ్ అనేది సెబీ ఆమోదం పొందిన కేటగిరీ-×× ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ (ఏఐఎఫ్). ఈ ఫండ్ ద్వారా మొత్తం రూ. 500 కోట్లు సమీకరించి, ప్రధానంగా హైదరాబాద్, బెంగళూరు, చెన్నై నగరాల్లోని నివాస ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. బ్యాంకులకు ప్రత్యామ్నాయంగా డెవలపర్లకు నిర్మాణాత్మక మూలధనాన్ని అందించడం వీరి ప్రధాన ఉద్దేశం.

తాజా పెట్టుబడి పొందిన విల్లా ప్రాజెక్ట్ హైదరాబాద్ విమానాశ్రయ కారిడార్ సమీపంలో ఉంది. మౌలిక సదుపాయాల విస్తరణ, ఐటీ కేంద్రాలకు దగ్గరగా ఉండటంతో ఈ ప్రాంతంలో ప్రీమియం విల్లాలకు మంచి డిమాండ్ కనిపిస్తోంది.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి

## -జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి.. -ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం



**నంద్యాల ప్రతినిధి. మే 15 . (నంది పత్రిక ):** దేశవ్యాప్తంగా గ్రామీణ ఉపాధి హామీ పనులు యధావిధిగా కొనసాగించి జి రామ్ జి నూతన చట్టాన్ని రద్దు చేయాలని నంద్యాల మండలంలోని గ్రామాలలో ఉపాధి హామీ కూలీలతో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గ్రామీణ సమ్మె నిర్వహించడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ తెలిపారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ గ్రామీణ పేదల జీవన భద్రతకు ప్రధాన ఆధారంగా నిలిచిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఎస్)ను కేంద్ర ప్రభుత్వం క్రమంగా బలహీనపరిచే విధానాన్ని రద్దు చేయాలని 2005లో గ్రామీణ పేదల జీవనోపాధి కోసం కమ్యూనిస్టు పార్టీల దీర్ఘకాల పోరాటాల ఫలితంగానే ఉపాధి హామీ చట్టం అమలులోకి వచ్చిందని ఈ చట్టం దేశంలో మొదటిసారిగా "పని చేసే హక్కు"ను చట్టబద్ధ హక్కుగా గుర్తించిందని పేర్కొన్నారు. ప్రతి గ్రామీణ కుటుంబానికి సంవత్సరానికి కనీసం 100 రోజుల ఉపాధి కల్పించడం ద్వారా కోట్లాది కుటుంబాలకు ఈ పథకం ఆర్థిక భరోసా కల్పించిందన్నారు. ముఖ్యంగా రైతు కూలీలు, భూమిలేని పేదలు, చిన్న రైతులు, వలస కూలీలు, మహిళలకు ఈ పథకం జీవనాధారంగా మారిందని తెలిపారు.అయితే ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు తగ్గించడం, పనిదినాలను పరిమితం చేయడం, కూలి చెల్లింపుల్లో నెలల తరబడి జాప్యం చేయడం ద్వారా పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలు చేస్తోందని ఆధార్ ఆధారిత చెల్లింపులు, మొబైల్ యాప్ ద్వారా హాజరు నమోదు వంటి విధానాలు గ్రామీణ ప్రాంతాల్లో తీవ్రమైన సాంకేతిక సమస్యలకు దారితీస్తున్నాయని పేర్కొన్నారు.నెట్‌వర్క్ సమస్యలు, బయోమెట్రిక్ లోపాల కారణంగా పని చేసిన కూలీల హాజరు నమోదు కాకపోవడం వల్ల వేతనాలు నిలిచిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# పన్ను చెల్లింపు దారులు సక్రమంగా జీఎస్టీ చెల్లించేలా చర్యలు తీసుకోవాలి



## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** పన్ను చెల్లింపు దారులు సక్రమంగా జీఎస్టీ చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడ జాప్యం లేకుండా పన్నుల వసూళ్ల ప్రక్రియ కొనసాగాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలో సంబంధిత శాఖల అధికారులతో జీఎస్టీ కో ఆర్డినేషన్ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయ మార్గాలను మెరుగుపరచడంతో పాటు పన్ను వసూళ్లలో పారదర్శకతను పెంచాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి (2026-27) గాను +ూ ఆదాయనికి సంబంధించి నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బకాయిదారుల పాన్ నంబర్లకు లింక్ అయి ఉన్న అన్ని బ్యాంక్ ఖాతాల వివరాలను జీఎస్టీ అధికారుల నుండి తీసుకొని వెంటనే ఫ్రీజ్ చేయాలని కలెక్టర్ ఎల్డిఎమ్ ను ఆదేశించారు. జిఎస్టీ అధికారులు బకాయిదారుల నుండి రికవరీలు చేసే సమయంలో లేదా ఆర్.ఆర్. ఆక్ట్ కింద వేలం వేసేటప్పుడు తగిన సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ పోలీస్ వారిని ఆదేశించారు. నిషేధిత ఆస్తుల జాబితాను జీఎస్టీ వారి నుండి సేకరించి వాటిని నిషేధిత ఆస్తుల జాబితాలో పెట్టాలని కలెక్టర్ రిజిస్ట్రేషన్ అధికారులను ఆదేశించారు. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, ఏపీఎంఐడి సి వంటి శాఖల కాంట్రాక్టర్లు క్రమంగా టాక్స్ చెల్లిస్తున్నారా లేదా అనే డేటాను సేకరించాలని అందుకు సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులతో తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కార్పొరేషన్ వారు తమ కాంప్లెక్స్ లలో షాపులను అద్దెకు ఇచ్చిన వారిలో ట్యాక్స్ కడుతున్నారో లేదో చెక్ చేయాలన్నారు. పన్నులు సరిగ్గా చెల్లించకపోతే భారీగా జరిమానాలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల



వివరాలు మరియు వారు వృత్తి పన్ను (ప్రూ) చెల్లిస్తున్నారా లేదా అనే వివరాలను సేకరించాలని కలెక్టర్ డిఈఓ ను ఆదేశించారు. డాక్టర్లు, డయాగ్నస్టిక్ ల్యాబ్స్ వారు పన్నులు చెల్లిస్తున్నారో లేదో వివరాలను తీసుకొని చెక్ చేయాలని కలెక్టర్ కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్ ను ఆదేశించారు.సమావేశంలో కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్ నీరజ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, పరిశ్రమల శాఖ జీఎం అశోక్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ రమణ రెడ్డి, డి ఎస్ ఓ రాజా రఘువీర్, ఎల్డిఎమ్ మోహన్, డి ఈ ఓ సుధాకర్, సర్వ శిక్ష అభియాన్ పిఓ లోకరాజ్, కమర్షియల్ ట్యాక్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడం తో మోడీ మోసకారితనం రుజువయింది: సిపిఎం



**కొత్తపల్లి - నంది పత్రిక:** ఐదు రాష్ట్రాలఎన్నికలకు ముందు పెట్రోల్ డీజిల్ ధరలు భారతదేశంలో పెరగవని చెప్పి ఎన్నికలు అయిపోయిన వెంటనే పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడంతో మోడీ మోసకారితనం రుజువైందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి యేసురత్నం కొత్తపల్లి మండల కార్యదర్శి ఎన్ స్వాములు ఆరోపించారు ప్రపంచంలోని అన్ని దేశాల్లో పెట్రోల్ ధరలు పెరుగుతుంటే మనదేశంలో పెట్రోల్ డీజిల్ పెరగలేదని ఈ దేశం బిజెపి వల్లనే అభివృద్ధి చెందుతుందని ఎన్నికల్లో ప్రచారం చేసి ఓట్లు దండుకున్న బీజేపీ ఏరు దాటక ముందు ఓడ మల్లన్న ఏడు దాటిన తర్వాత బోడి మల్లన్న అనే విధంగా ఎన్నికల అయిపోయిన మరుక్షణమే పెట్రోల్ పైన 3 రూపాయల 14 పైసలు డీజిల్ పైన 3 రూపాయల 11 పైసలు పెంచి కార్పొరేట్లకు దాసుడిని అనిరూపించుకున్నాడు అన్నారు ఇప్పటికే కమర్షియల్ గ్యాస్సిలిండర్ ధరను 3000 రూపాయలకు పైగా పెంచి బిజెపి ప్రభుత్వం మరోసారి పెట్రోల్ డీజిల్ ధరలను పెంచి దేశ ప్రజల పై ధరల భారం మోపి కార్పొరేట్లకు ప్రజల సొమ్మును దోచిపెడుతుందని ఆరోపించారు మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత మన దేశ కరెన్సీ డాలర్ తో మారకపు విలువ 95 రూపాయల 73 పైసలకు క్షీణించిందని ఇది మోడీ ప్రభుత్వం అసమర్థతకు నిదర్శనం అన్నారు ఇప్పటికే కాంప్లెక్స్ ఎరువుల ధరలు 300 రూపాయలు పెంచింది ఇప్పుడు పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడం వల్ల ఎరువుల ధరలతో పాటు నిత్యవసర వస్తువుల ధరలు మరింత పెరిగే అవకాశం ఉందన్నారు ఇప్పటికైనా సబ్కా సాత్ సబ్కా వికాస్ అని చెబుతున్న నరేంద్ర మోడీ దేశ ప్రజలను మోసం చేయకుండా ప్రజలందరి సంక్షేమం కోరుకున్నట్లైతే పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలతో పాటు ఎరువుల ధరలను కూడా వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు

# వాహనాల తనిఖీలు

## నంబర్ ప్లేట్లు లేని 10 వాహనాలకు జరిమానా

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు శుక్రవారం కర్నూలు ఒన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మెయిన్ బజార్ ప్రాంతంలో కర్నూలు వన్ టౌన్ సీఐ మారుతి శంకర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో నంబర్ ప్లేట్లు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న 10 వాహనాలను గుర్తించి, వాటి యజమానులపై మోటార్ వాహనాల చట్టం ప్రకారం జరిమానాలు విధించారు. అనంతరం వాహనదారులతో అక్కడికక్కడే నూతన నంబర్ ప్లేట్లను ఏర్పాటు చేయించారు.నంబర్ ప్లేట్లు లేని వాహన చోదకుల వాహనాలకు సంబంధించిన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు.వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై చట్టపరమైన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా పోలీసు అధికారులు హెచ్చరించారు.



# క్రమశిక్షణ లేకపోతే ఇంటికే..!

## మున్సిపల్ సిబ్బందికి కమిషనర్ చల్లా ఓబులేసు హెచ్చరిక

## పిన్ పాయింట్ ప్రోగ్రామ్ పక్కాగా అమలు చేయాలి



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** నగరపాలక సంస్థలో పనిచేసే ఉద్యోగుల్లో విధుల పట్ల నిర్లక్ష్యం, క్రమశిక్షణ లోపం ఉంటే ఇంటికే వెళ్లక తప్పదని కమిషనర్ చల్లా ఓబులేసు హెచ్చరించారు. శుక్రవారం ఆయన 14వ శానిటేషన్ మస్టర్‌ను తనిఖీ చేశారు. అనంతరం చెన్నమ్మ సర్కిల్, బళ్లారి చౌరస్తా, వాణిజ్య నగర్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ క్రమంలో కార్మికుల్లో ఒకరు హాజరు వేసుకుని ఇంటికి వెళ్లడం, మరొకరు మొబైల్‌లో చూస్తూ కాలక్షేపం చేయడాన్ని గమనించిన కమిషనర్, వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటికి వెళ్లిన ఉద్యోగి జీతం కట్ చేయాలని ఆదేశించారు. చరవాణి చూస్తూ కాలక్షేపం చేస్తే జీతాలు ఇవ్వాలా? హాజరు వేసుకుని ఇంటికి వెళ్తే ఉద్యోగం ఎందుకు? అంటూ సిబ్బందిని తీవ్రంగా హెచ్చరించారు. పిన్ పాయింట్ ప్రోగ్రాం ప్రకారం పారిశుద్ధ్యాన్ని కచ్చితంగా అమలు చేసి ప్రతి వీధి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విధులకు ఉద్దేశపూర్వకంగా గైర్హాజరు కావడం, పని సమయాల్లో మొబైల్ ఫోన్లతో కాలక్షేపం చేయడం వంటి చర్యలను సహించబోమని హెచ్చరించారు. అనంతరం పరిమళ నగర్‌లోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించిన కమిషనర్, అక్కడి స్వచ్ఛత, తాగునీటి సరఫరా, భోజన నాణ్యత వంటి అంశాలను పరిశీలించారు. ప్రజలకు అందుతున్న సేవల్లో ఎలాంటి లోపం లేకుండా చూడాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. నగరపాలక కార్యాలయంలో ప్రజలకు కల్పించనున్న వసతులను కమిషనర్ పరిశీలించారు. ఇటీవల ఆయన ఆదేశాల మేరకు కుర్చీలు, వాటర్ కూలర్, హెల్ప్ డెస్క్, టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాట్లు జరుగుతున్నాయి. కార్యాలయానికి వచ్చే ప్రజలకు కనీస వసతులు కల్పించాల్సిన బాధ్యత కార్పొరేషన్‌పై ఉందని, కూర్చోవడానికి కుర్చీలు, తాగడానికి చల్లని నీళ్లు, సహాయం చేయడానికి హెల్ప్ డెస్క్ వంటి కనీస సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు కమిషనర్ వెల్లడించారు. అదేవిధంగా వెండర్ జోన్ల ఏర్పాటుకు వెంకటరమణ కాలనీలోని హరిత హోటల్ వెనుక ప్రాంతాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాషా, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు మునిస్వామి, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ కార్పొరేషన్ భూములని కాపాడాలి...

## డి హెచ్ పి ఎస్



**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** ఉమ్మడి కర్నూలు జిల్లాలోని డోన్ మండలం, కొత్తకోట గ్రామం నందలి ఎస్సీ కార్పొరేషన్ కోళ్ల ఫారాల కోసం దాదాపుగా 9. 31 ఎకరాల భూమిని కొత్తకోట గ్రామంలోని 30 మంది దళితులకు ఎస్సీ కార్పొరేషన్ వారు కొనుగోలు చేసి కోళ్ల ఫారాలు పెట్టుకుని జీవనం సాగించాలని షెడ్లు కూడా నిర్మించి ఇవ్వడం జరిగిందని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి సి .మహేష్ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర అన్నారు. అయితే సర్వే నంబర్ 341 సర్వే నంబర్ 337 నందుగల భూమి దాదాపుగా 6 ఎకరాలు కబ్జాకు గురైందని రీ సర్వే ద్వారా కూడా ఆ యొక్క కబ్జాదారులకు కొమ్ము కాస్తూ సర్వే నిర్వహించారని తప్పుడు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లతో భూకబ్జాదారులు కబ్జా చేశారని ఈ సందర్భంగా వారు ఆరోపించారు. ఈడి ఆర్డీవో కి ఎమ్మార్వో కి ఈ భూములకు సంబంధించిన రికార్డులను పంపించినా కానీ స్థానికంగా ఉండే రెవెన్యూ అధికారులు సర్వే అధికారులు భూ కబ్జాదారులకు కొమ్ము కాస్తున్నారని వారన్నారు. తక్షణమే ఈ యొక్క ఎస్సీ కార్పొరేషన్ కు సంబంధించిన భూమిని రీ సర్వే చేసి ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులకు లేదా ఎస్సీ కార్పొరేషన్ కి అప్పగించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో భవిష్యత్తులో ఈ భూమి ఎస్సీ కార్పొరేషన్ దక్కేంతవరకు ఆందోళన కార్యక్రమాలు చేస్తామని కూడా ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ జిల్లా నాయకులు మాణిక్యం. నాగరాజు. సులోచనమ్మ. ప్రసాద్ మల్లికార్జున పాల్గొన్నారు

# మంత్రి టీ.జి భరత్ గుప్తా పై వైసీపీ నేత బైరెడ్డి చేసిన ఆరోపణలను ఖండించిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూలు నంది పత్రిక బ్యూరో...** రాష్ట్ర మంత్రి టీ.జీ భరత్ గుప్త పై వైసీపీ నేత బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి చేసిన ఆరోపణలను కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు ఖండించారు.. నగరంలోని ఎంపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నేర చరిత్ర ప్రజలకు తెలుసన్నారు...మంత్రి టీ.జి భరత్ గుప్తా పై సిద్ధార్థ రెడ్డి నిరాదారమైన వ్యాఖ్యలు చేసారాని, వాటి పై చట్ట పరంగా న్యాయ పరంగా చర్యలు తీసుకుంటామన్నారు ...ఇక ప్రశాంతంగా ఉన్న కర్నూలు లో వైసీపీ నేతలు అలజడి, అరాచకాలు సృష్టిస్తూ పార్టీ ఉనికి కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు... రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది కోసం వైసీపీ చేస్తున్న కుట్రలను ప్రజలు గమనించాలని కోరారు..ఇక ఐదేళ్ళు అధికారంలో ఉన్న జగన్ ప్రభుత్వం రాష్ట్రానికి రాజధాన్ని లేకుండా చేసారని.. సీ.ఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపెందుకు కృషి చేస్తున్నారని ఎంపీ తెలిపారు...

# అబ్జర్వేషన్ హోమ్ ఫర్ బాయ్స్, కర్నూలు ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి



**కర్నూలు నంది పత్రిక బ్యూరో.....** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి. కబర్ధి సూచనల మేరకు కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి శుక్రవారం కర్నూలు నందు గల అబ్జర్వేషన్ హోమ్ ఫర్ బాయ్స్ ను తనిఖీ చేశారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించి పిల్లలకు అందిస్తున్న ఆహారం,వసతి సదుపాయాలను తనిఖీ చేశారు. అక్కడ ఉన్న పిల్లలకు ఎవరికైనా న్యాయ వాది లేకుంటే ఉచిత న్యాయ వాదిని నియమించి వారి కేసులను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి చట్టంతో వివేదించబడిన బాలలకు సంబందించిన చట్టాలను, ఉచిత న్యాయ సహాయమును గురించి తెలియజేశారు. పిల్లలు లీగల్ సర్వీసెస్ ఆక్ట్ 1987 ద్వారా ఉచిత న్యాయ సహాయంను పొందుటకు అర్హులని తెలిపారు. అనంతరం ఆ కాంపౌండ్ లోనే గల జువెనైల్ జస్టిస్ బోర్డు ఆఫీస్ మరియు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ కార్యాలయంలను సందర్శించి రిజిస్టర్లను పరిశీలించారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వారు పిల్లల పట్ల తీసుకుంటున్న చర్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జువెనైల్ జస్టిస్ బోర్డు ప్రిన్సిపల్ మేజిస్ట్రేట్ అపర్ణ, లీగల్ ఎయిడ్ క్లినిక్ న్యాయవాది నాగప్ప, డీపీవో దివాకర్, సిడబ్ల్యూసీ చైర్మన్ జుబేదాబేగం మరియు మెంబెర్స్ ఆయా సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 26 మందికి ఎల్ఆర్యస్ ప్రొసీడింగ్స్

**కర్నూలు నంది పత్రిక బ్యూరో...** నగరంలో అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణ కోసం నగరపాలక సంస్థ నిర్వహిస్తున్న ఎల్ఆర్యస్ మేళాకు శుక్రవారం 26 ప్రొసీడింగ్స్ జారీ చేశారు. తద్వారా సుమారు రూ.20 లక్షల వరకు ఫీజులు వసూలు చేశారు. పెండింగ్లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించేందుకు శుక్ర, శనివారాల్లో ఈ మేళా నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఇంచార్జ్ సిటి ప్లానర్ వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, తదితరులు పాల్గొన్నారు.



# పెంచిన పెట్రోల్, డీజిల్, సిఎన్‌జి గ్యాస్ ధరలను ఉపసంహరించాలి...

### మే 16న జిల్లా వ్యాప్తంగా వ్యాప్త నిరసనలకు సిపిఐ పిలుపు

### బి.గిడ్డయ్య.....సిపిఐ జిల్లా కార్యదర్శి




**కర్నూలు ప్రతినిధి నంది పత్రిక** కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, వాణిజ్య గ్యాస్, సిఎన్‌జి గ్యాస్ ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాప్త నిరసనలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పిలుపు నిచ్చారు. స్థానిక సీ.ఆర్.భవన్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్.మునెప్ప, ఎన్.లెనిన్ బాబులతో కలిసి ఆయన మాట్లాడుతూ 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ముగిసిన వెంటనే నరేంద్రమోడీ ప్రభుత్వం దేశ ప్రజలకు పెట్రో ధరల భారం కానుకగా ఇచ్చింది. ప్రతిసారీ ఎన్నికలకు ముందు ఒక మాట, ఎన్నికలు ముగియగానే మరో మాట మోడీ ప్రభుత్వానికి పరిపాటిగా మారింది. నేటి ఉదయం నుండి పెట్రోల్, డీజిల్, సిఎన్‌జి గ్యాస్ ధరలను విపరీతంగా పెంచేస్తూ, తక్షణమే అమలయ్యేలా ప్రకటన చేసింది. ఎ.పీ లో పెట్రోల్‌పై రూ.3.29లు, డీజిల్‌పై రూ.3.14లు, సిఎన్‌జి గ్యాస్ కిలో ధరపై రూ.2లు పెరిగాయి. ఇటీవలనే వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను రూ.993 లు పెంచి, ప్రజలపై గుదిబండ మోపింది. ఆయా ధరల భారం ప్రత్యక్షంగా ఒకపక్క, పరోక్షంగా మరోపక్క ప్రజలపై పడుతుంది. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదల రవాణారంగంపై పడి జనజీవనం అస్తవ్యస్తమయ్యే ప్రమాదముంది. ప్రయాణ ఖర్చులు మరింత భారమవుతాయి. నిత్యవసర వస్తువుల ధరలతోసహా పలు వస్తువుల ఆకాశాన్నంటుతాయి. అసలే అప్పులు చేసి పంటలు సాగుచేస్తున్న రైతుల పరిస్థితి అగమ్యగోచరమవుతుంది. రెక్కాడితేగాని డొక్కాడని పేదల పరిస్థితి మరింత దయనీయంగా మారుతుంది. ప్రజల ఆదాయం పెరగకుండా, ఖర్చు విపరీతమై అప్పుల బాధలు వెన్నాడుతాయి. పెట్రో ఉత్పత్తులపై పన్నులు, సుంకాలు తగ్గించుకోవడం వంటి ప్రత్యామ్నాయ మార్గాలను వదలిపెట్టి, ప్రజలపై భారాలు మోపడమే లక్ష్యంగా మోడీ సర్కార్ పాలన సాగించడం విచారకరం. తక్షణమే పెంచిన పెట్రోల్, డీజిల్, సిఎన్‌జి గ్యాస్ ధరలను ఉపసంహరించాలని డిమాండ్ చేస్తున్నాం. పెంచిన పెట్రోల్, డీజిల్, వాణిజ్య గ్యాస్, సిఎన్‌జి గ్యాస్ ధరలను వ్యతిరేకిస్తూ మే 16న సిపిఐ జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణ,మండల కేంద్రాలలో నిరసనలు చేపట్టాలని పిలుపునిస్తున్నది. సిపిఐ చేపట్టే ఈ నిరసన కార్యక్రమాలలో అన్ని వర్గాల ప్రజానీకం పాల్గొని కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం తీసుకుంటున్న అనాలోచిత విధానాలు, చర్యలను నిరసించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

# అమరజీవి కామ్రేడ్ నక్కి.రామన్న 36వ వర్ధంతి సందర్భంగా నివాళి



**బేతంచెర్ల మే 15 ( నందిపత్రిక ).** బేతంచర్ల పట్టణంలోని సీపీఐ కార్యాలయం నందు మండల కార్యదర్శి భార్గవ్.యన్న, సహాయ కార్యదర్శి తాలుకా.తిరుమలేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, మండల కార్యదర్శి మధు, శ్రీను ల ఆధ్వర్యంలో నక్కీ.రామన్న 36వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించి అనంతరం మాట్లాడుతూ,డోన్ నియోజకవర్గ ప్రజలు రెండు ప్రధాన ముఠా రాజకీయాల నాయకుల మధ్య నలిగిపోతున్న తరుణంలలో సీపీఐ ఆవిర్భవించి కటారు కొండ గ్రామంలో అనగారిన వర్గాల మైనార్టీల దళితుల స్వేచ్ఛ కోసం ఎర్రజెండాను చేతబట్టి కామ్రేడ్ నక్కి.రామన్న గ్రామాన్ని విముక్తి చేయడంలో రాజీ లేని పోరాటలు నిర్వహించి తన ప్రాణాలను 1990 మే15న అర్పించారు కామ్రేడ్ నక్కి రామన్న డోన్ తాలూకా సీపీఐ కార్యదర్శిగా పనిచేస్తూ గ్రామ గ్రామాన తిరిగి కమ్యూనిస్టు పార్టీ స్థాపించి రైతన్న, వ్యవసాయ, కార్మిక, యువజన, విద్యార్థి, సంఘాల బలోపేతనం చేసి వెనకబడిన మైనార్టీ దళిత గిరిజనులకు అండగా నిలబడి భూమి లేని నిరుపేదల కోసం దున్నేవాడికే భూమి నినాదంతో భూస్వామ్య పెత్తందారుల చేతుల్లో ఉన్న భూములను పంచేందుకు భూ పోరాటాలు చేసి పేదలకు దక్కించి విజయం సాధించారు. అప్పటి వరకు అభివృద్ధికి నోచుకోని పేదలకు ఇండ్ల స్థలాలు పక్క ఇండ్లు పెన్షన్లు గ్రామంలో రోడ్లు నిర్మాణం త్రాగునీరు తదితర మౌలిక సౌకర్యాలు కోసం కృషి చేశారు కామ్రేడ్ నక్కి రామన్న తాలూకలో పార్టీని విస్తరింప చేసేందుకు కృషి చేస్తూనే ప్రజల కోసం విశేషమైన కృషి చేసి నేడు జరుగుతున్న గ్రామ అభివృద్ధికి ఆనాడే బాటలు వేశారు అందుకే కామ్రేడ్ నక్కి రామన్న మరణించి 36 సంవత్సరాలు గడిచిన నేటికీ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఎర్రజెండాను ఈ దేశంలో దోపిడీ లేని సోషలిస్టు సమాజ నిర్మాణమే లక్ష్యంగా పనిచేసిన కామ్రేడ్ నక్కి రామన్న ను పార్టీకి ప్రజలకు చేసిన ఆయన సేవలను స్మరించుకొని ఈ దేశంలో మార్పు కోసం ఆయన కలలుగన్న సమాజ నిర్మాణం లక్ష్యంగా పోరాటాలు నిర్వహించాలని వారన్నారు ఆయన చేసిన పోరాటాల ఫలితంగానే ఎర్ర జెండా ముద్దు బిడ్డలు స్వేచ్ఛ వాయు పేల్చుకుంటున్నారని వారి విప్లవ ఆశయాల కోసం మరింతగా పాటుపడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల కోసం మరింతగా ఉద్యమాలు ఉధృతం చేయాలని పేదవారు కొనలేని నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశమంటుతున్నా పట్టించుకోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# కొనసాగుతున్న లెక్చరర్ల పర్యటన



**బండి ఆత్మకూరు నంది పత్రిక మే 15:** బండి ఆత్మకూరు ప్రభుత్వ కళాశాలలో 10వ తరగతి పాసైన విద్యార్థులు కళాశాలలో చేరేందుకు గాను అడ్మిషన్ల కొరకు లెక్చరర్లు గ్రామాలలో నిర్వహిస్తున్న పర్యటనలు కొనసాగుతున్నాయి. గత వారం రోజుల నుండి లెక్చరర్ల బృందం గ్రామాలలో పర్యటిస్తూ ప్రభుత్వ కళాశాలలో చేరాలని విద్యార్థులను ప్రోత్సహిస్తూ, తమ పిల్లలను ప్రభుత్వ కళాశాలలో చేర్పించాలని తల్లిదండ్రులు అభ్యర్థిస్తున్నారు. శుక్రవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పెద్ద దేవలాపురం, భోజనం, సంత జూటూరు గ్రామాలలో లెక్చరర్ల బృందం పర్యటించింది. ఉత్తమ ఫలితాలను సాధించడంతోపాటు, కళాశాలలో అన్ని రకాలైన వసతులు ఉన్నాయని, విద్యార్థులు ఈ విషయాన్ని గుర్తించి తప్పనిసరిగా ప్రభుత్వ కళాశాలలో చేరాలని సూచించారు.డాక్టర్ జి వి రఘునాదరెడ్డి, డాక్టర్ ఎస్, కె నజిరుద్దీన్, ప్రసాద్, శివరామకృష్ణచారి, సురేష్, బాబా పకృద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# సీ.ఆర్.ఆర్.టీ ద్వారా కిడ్నీ ఫెయిల్యూర్ బాధితుడికి పునర్జన్మ ఇచ్చిన కిమ్స్ కర్నూలు వైద్యులు

### - 60కి పడిపోయిన బీపీ
### - రాయలసీమలో మొట్టమొదటిసారిగా విజయవంతంగా చికిత్స




**కర్నూలు నంది పత్రిక బ్యూరో...** తీవ్ర అనారోగ్య పరిస్థితుల్లో ప్రతి నిమిషం కీలకం. ముఖ్యంగా రక్తపోటు (బీపీ) ప్రమాదకరంగా పడిపోతే ప్రాణాలు కాపాడటం చాలా కష్టమవుతుంది. అలాంటి క్లిష్ట పరిస్థితిలో ఉన్న కిడ్నీ వైఫల్య రోగిని కర్నూలులోని కిమ్స్ ఆసుపత్రి వైద్యులు సకాలంలో సరైన చికిత్సతో కాపాడి కొత్త జీవితం ప్రసాదించారు. ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు చికిత్సనందించిన కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ & ట్రాన్స్‌ప్లాంట్ ఫిజిషియన్ డాక్టర్ కె. అనంత రావు. ఆదోని కి చెందిన మల్లికార్జున (47) గత ఆరు నెలలుగా కిడ్నీ వైఫల్యంతో బాధపడుతున్నారు, దీంతో అతడు డయాలసిస్ చేయించుకుంటున్నారు. అంతేకాకుండా కిడ్నీ మార్పిడి కోసం కూడా ప్రయత్నం చేస్తున్నారు. కిడ్నీ వైఫల్యంతో అతడు తీవ్రమైన మధుమేహ వ్యాధితో బాధపడుతున్నారు. అయితే చికిత్స జరుగుతున్న సమయంలో బిపి సాధారణంగా ఉండాలి కానీ అతనికి అకస్మాత్తుగా 120 ఉండాల్సిన బిపి 60కి పడిపోయింది. దీనిని సెప్టిక్ షాక్ గా పరిగణిస్తారు. ఈ సమయంలో రోగికి ఫిట్స్ రావడంతో వెంటిలేటర్‌పై ఉంచాల్సి వచ్చింది. శరీరంలో ఆమ్లాల మోతాదు తీవ్రంగా పెరగడంతో అత్యవసర డయాలిసిస్ అవసరమైంది.అయితే బీపీ తీవ్రంగా తగ్గిన పరిస్థితుల్లో సాధారణ డయాలిసిస్ చేస్తే కార్డియాక్ అరెస్ట్ వచ్చి చనిపోయే ప్రమాదం ఉంటుంది. దీంతో సీ.ఆర్.ఆర్.టీ విధానం ద్వారా చికిత్సను అందించాం. దాదాపు 48 గంటల పాటు కంటిన్యూయస్ రినల్ రీప్లేస్‌మెంట్ థెరపీ ద్వారా నెమ్మదిగా డయాలిసిస్ నిర్వహించడంతో రోగి పరిస్థితి స్థిరపడింది. అనంతరం వెంటిలేటర్ తొలగించాం. ఇప్పుడాతను సాధారణ స్థితికి చేరుకున్నారు. అనంతరం డిశ్చార్జ్ చేశాం.ఈ క్లిష్టమైన పక్రియలో నాతో పాటు క్రిటికల్ కేర్ నిపుణులు డా. రాజేష్ రెడ్డి, డా. శ్యామ్, డా. రవీంద్ర లు పాల్గొన్నారు. "సెప్టిక్ షాక్‌తో పాటు కిడ్నీ ఫెయిల్యూర్ ఉన్న క్రిటికల్ ఐసీయూ రోగుల్లో సాధారణ డయాలిసిస్ చేయడం ప్రమాదకరం. అలాంటి సమయంలో సీ ఆర్ ఆర్ టీ మాత్రమే ప్రాణాలు కాపాడగలదు. ఈ సాంకేతికత ద్వారా బీపీ పడిపోకుండా స్లోగా డయాలిసిస్ చేయవచ్చు" అని తెలిపారు.ఇప్పటివరకు ఈ సౌకర్యం ప్రధానంగా మెట్రో నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉండేదని, ఇప్పుడు కర్నూలు కిమ్స్ హాస్పిటల్‌లో కూడా అందుబాటులోకి రావడం రాయలసీమ ప్రజలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఐసీయూలో బీపీ తీవ్రంగా తగ్గి డయాలిసిస్ అవసరమైన రోగులు ఇక పై మెట్రో నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా కర్నూలులోనే అత్యాధునిక చికిత్స పొందవచ్చని తెలిపారు. సమయానికి సరైన చికిత్స, నిపుణుల పర్యవేక్షణ ఉంటే అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో కూడా ప్రాణాలను కాపాడవచ్చని ఈ ఘటన మరోసారి నిరూపించింది.

# బాల్య వివాహాలు నేరం మహానంది ఎస్ ఐ రామ్మోహన్ రెడ్డి





### మహిళలకు చట్టాలు, సైబర్ నేరాలపై అవగాహన
### ప్రతి ఒక్కరూ శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి

**మహానంది మే 15 (నంది పత్రిక):-** బాల్య వివాహాలు నేరమని ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు.మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని శ్రీ అంకాల పరమేశ్వరి దేవి ఆలయ ఆవరణలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఏఎస్పీ మంద జావలి ఆదేశాల మేరకు మహిళల భద్రత,శక్తి యాప్‌లపై నంద్యాల సబ్ డివిజన్ శక్తి టీం పోలీసులతో కలిసి అవగాహన కల్పించి వాటివల్ల కలిగే ప్రయోజనాలను మహిళలకు వివరించారు.బాల్య వివాహాలు నేరమని బాల్యవివాహాలు చేయుట ద్వారా అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉన్నదన్నారు.18 సంవత్సరాలు బాలికలు, 21 సంవత్సరాలు వయస్సు బాలురకు వచ్చేవరకు వివాహాలు చేయరాదన్నారు.ఏదైనా అత్యవసర సమయంలో పోలీసు హెల్ప్ లైన్ నెంబర్ 112 గాని లేదా 100 ఫోన్ చేసి సహాయం పొందవచ్చునని అన్నారు.మహిళల రక్షణ కొరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సఖి వన్ స్టాప్ సెంటర్ అవగాహన కల్పించారు. మహిళలు ఏదైనా అవసరం నిమిత్తము జిల్లా హెడ్ క్వార్టర్ కు వచ్చినప్పుడు తమ ఊరికి పోలేని సమయంలో వన్ స్టాప్ సెంటర్ లను ఉపయోగించవచ్చునని తెలిపారు.సైబర్ నేరాలు నియంత్రించాలంటే ముఖ్యంగా వ్యక్తిగత నియంత్రణ పాటించాలన్నారు.ప్రభుత్వ అధికారులు ఎవరూ ఫోన్ చేసి డబ్బులు అడగరని ఒకవేళ అలా జరిగితే అది సైబర్ నేరమని గ్రహించి వెంటనే పోలీసులను సంప్రదించాలన్నారు.గుర్తు తెలియని వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్ అనుమానాస్పద మెసేజ్, లింక్ ల పై అప్రమత్తంగా ఉండాలని ,ఓపెన్ చేయవద్దన్నారు.ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే 1930 నంబర్ కు గాని, పోలీస్ స్టేషన్ గాని, లేదా జిల్లా హెడ్ క్వార్టర్ నందు గల సైబర్ క్రైమ్ ఆఫీసును గాని సంప్రదించి సహాయం ఉండాలన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వరాదన్నారు. వేసవికాలంలో పిల్లల భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. బావులు ,నీటి కుంటలు, నీటి ప్రవాహాలు ఉన్న చోటుకు పిల్లలు వెళ్లకుండా చూసుకోవాలన్నారు.రోడ్డు ప్రమాదాలు,కొత్త చట్టాలపై అవగాహన కల్పించారు. అత్యవసర సమయాలలో 112 నెంబర్ ను సంప్రదించాలన్నారు.నంద్యాల సబ్ డివిజన్ శక్తి టీం పోలీసులు హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి మహిళ శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలన్నారు.అనంతరం వన్ స్టాప్ సెంటర్ల ప్రాముఖ్యతను వివరించారు.బాల్య వివాహాలు,నేరాలు 1098, మహిళలపై నేరాలకు ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్ 181 సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు నాగ శేషన్న, వెంకటరమణ,మహిళా పోలీసులు నాగ హరిత, షెహనాజ్,టీడీపీ నాయకులు ఉల్లి మధు,తదితరులు పాల్గొన్నారు.

# నెమల్ల కుంటలో అధికారుల అవగాహన సదస్సు





### సారాకు దూరమైతేనే భవిష్యత్తు

**బండి ఆత్మకూరు నంది పత్రిక మే 15 :** గిరిజన పుత్రులు నాటు సారా వ్యసనానికి దూరమైతేనే భవిష్యత్తు బాగుంటుందని నంద్యాల ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న గాలి చెన్నయ్యపాలెం గ్రామానికి సమీపంలో ఉన్న నెమ్మల్ల కుంట చెంచుగూడెం లో గిరిజనులకు ప్రత్యేకంగా అవగాహన సదస్సును నిర్వహించారు. నాటు సారా అయ్యే నిర్మూలన ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన నవోదయ 2.0 కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ఆదేశాల మేరకు సంబంధిత అధికార యంత్రాంగం సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ సామాజిక సమస్యలపై ప్రజలలో చైతన్యం కల్పించడంతోపాటు గ్రామస్తులతో సన్నిహిత్యం పెంచుకోవడమే నవోదయ ఉద్దేశమని అన్నారు. నాటు సారా తయారీ, అమ్మకాలు, దీనివల్ల కలిగే దుష్పరిణామాలను గురించి వివరించారు. అధికంగా నాటు సారా సేవించడం వల్ల అనారోగ్యాలకు గురి కావడంతో పాటు, ఆర్థికంగా కూడా నష్టపోతారని పేర్కొన్నారు. గిరిజనులు వ్యసనాలకు దూరంగా మద్యం విరమణ వైపు అడుగులు వేయాలని సిఐ కృష్ణమూర్తి గిరిజనులకు సూచించారు. బండి ఆత్మకూరు ఎస్ఐ జగన్మోహన్ మాట్లాడుతూ మంచి స్పర్శ చెడు స్పర్శాలపై అవగాహన పెంచుకోవాలని పేర్కొన్నారు. గిరిజనులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని చెప్పారు. వేసవిలో శిక్షణలు పొంది ఉద్యోగం మేళాల ద్వారా లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎంపీడీవో గాయత్రి మాట్లాడుతూ బాలల సంక్షేమం, యువత అభివృద్ధిపై వాళ్ళు సూచనలు చేశారు. గిరిజన మహిళలు తమ పిల్లలను పాఠశాలలకు పంపి వారిని ప్రజ్ఞావంతులుగా తీర్చిదిద్దాలని, బాల్య వివాహాలు బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని కోరారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ అధికారులు నెమల్ల కుంటలోని గిరిజన యువకులకు వాలీబాల్ గిట్లను అందజేశారు. మండల డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు ప్రజల నుండి వినతిపత్రాలు సేకరించి, వాటికి వీలైనంత త్వరగా పరిష్కారం చూపుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ కృష్ణమూర్తి,ఎస్సై శివప్రసాద్, బండి ఆత్మకూరు ఎస్సై జగన్మోహన్, స్కిల్ డెవలప్మెంట్ అధికారి బాల వీరభద్రారెడ్డి, వెలుగు శాఖ ఏపిఎం ఎం సి గుర్రప్ప, అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ వసుధారెడ్డి తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

### అమెరికాలో అలా... భారత్‌లో ఇలా! వర్క్ కల్చర్ పై బెంగళూరు యువతి వ్యాఖ్యలు వైరల్

బెంగళూరుకు చెందిన ఒక ఉద్యోగిని ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పోస్టు చేసిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. భారతదేశంలో, అమెరికాలో పనివేళలను ఆమె పోల్చారు. అమెరికాలో సాయంత్రం 4.30 గంటలకు కార్యాలయం మొత్తం ఖాళీగా కనిపిస్తుందని, అదే భారతదేశంలో అవసరమైతే రాత్రి 10 గంటల వరకు సాగుతుందని పేర్కొంది. చాలామంది నెటిజన్లు ఆమె వ్యాఖ్యలతో ఏకీభవించారు.

భారత్‌లో పని విధానం ఎలా ఉంది, అమెరికాలో తాను వెళ్లినప్పుడు దినచర్య ఎలా ఉందో ఆమె వివరించింది. భారతదేశంలోని ఎన్నో కార్యాలయాల్లో ఆఫీస్ టైమ్ అయిపోయినప్పటికీ

ఎక్కువ సమయం పని చేయడం, నిరంతరం ఆఫీస్‌కు అందుబాటులో ఉంటారని తన అనుభవం నేర్పిందని పేర్కొంది.

# భూమి ఉన్న రైతులందరికీ గుర్తింపు కార్డ్ ఉండాలి.



**నంద్యాల సిటీ బ్యూరో మే 15 ( నంది పత్రిక )** నంద్యాల నియోజకవర్గంలో భూమి ఉన్న రైతులందరూ గుర్తింపు కార్డు ఉండాలని వ్యవసాయ అధికారి ప్రసాద రావు పేర్కొన్నారు. నంద్యాల మండలములోని మిట్నాల గ్రామములోనీ రైతు సేవా కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు సందర్శించి రైతు విశిష్ట సంఖ్యకు సంబంధించిన నమోదు ప్రక్రియను , వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న సాంకేతిక అంశాలైన డ్రోన్ ఆప్ , రైతు ఆప్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మండలంలో భూమి కలిగిన రైతులు అందరూ ప్రభుత్వం ద్వారా ఇస్తున్న విశిష్ట గుర్తింపు కార్డు తప్పనిసరిగా కలిగి ఉండాలని ఇందుకు గాను వారి గ్రామాలలోని రైతు సేవా కేంద్రాలను సందర్శించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు. రాబోయే కాలంలో ఈ విశిష్ట గుర్తింపు కార్డు కలిగిన వారికి వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న వివిధ పథకాలు వర్తింపచేయబడునని ,అలాగే యూరియా మరియు ఇతర ఎరువుల కొనుగోలు చెయ్యాలన్న ఈ విశిష్ట గుర్తింపు సంఖ్య అవసరమని కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే రైతులు అందరూ డ్రోన్ కు సంబంధించిన ఆప్ ను వారి మొబైల్ లో డౌన్లోడ్ చేసుకుని, దీని ద్వారా వారి పంటలకు పిచికారి చేసుకొనుటకు క్యాబు బుకింగ్ తరహాలో డ్రోన్ బుకింగ్ చేసుకోవచ్చునని తెలిపారు. అలాగే రైతు ఆప్ ద్వారా వ్యవసాయ శాఖ కు సంధించిన వివిధ విషయాలు తెలుసుకోగలరని, ఇందుకుగాను రైతు ఆప్ డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ విధంగా వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న వివిధ సాంకేతిక అంశాలను రైతులు వినియోగించుకొని వ్యవసాయాన్ని లాభ సాటిగా చేసుకోవాలని తెలిపారు.

**సబ్సిడీ పై వ్యవసాయ పరికరాలకు దరఖాస్తు చేసుకోండి** :-వ్యవసాయ యంత్రకరణలో భాగంగా ప్రభుత్వం సబ్సిడీ పై వ్యవసాయ యంత్ర పరికరాలు సబ్సిడీ పై అందుబాటులోకి తీస్కొని రావడం జరిగింది. ఈ పథకంలో చిన్న,సన్న కారు రైతులు ఎస్సీ, ఎస్టీ మరియు మహిళా రైతులకు 50% సబ్సిడీతో మరియు ఇతర రైతులకు 40% సబ్సిడీ తో వ్యవసాయ పరికరాలు అందజేయబడునని పూర్తి సమాచారం కొరకు సమీపంలోని రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి ఈ నెల 19 వ తేదీ లోగా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని, లబ్ది దారుల ఎంపిక లాటరీ విధానం ద్వారా నిర్వహించబడుతుందని మండల వ్యవసాయ అధికారి తెలియచేసారు.

**సబ్సిడీ పై విత్తనాల పంపిణీ :-** ప్రభుత్వం ద్వారా 50% సబ్సిడీపై జీలుగ పిల్లిపెసర విత్తనాలు సరఫరా చేయబడునని జీలుగ పూర్తిదర క్వింటాలుకు 16000 కాగా 50% సబ్సిడీ పై క్వింటా 8000 రూపాయలకు అలాగే పిల్లి పెసర క్వింటా పూర్తి ధర 19600 కాగా సబ్సిడీ పై 9800 రూపాయలకు అందజేయబడునని, ఒక రైతుకి గరిష్టంగా 5 ఎకరాలకు 5 పాకెట్లు ఇవ్వబడునని కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియచేసారు.

# మంత్రి క్యాంపు కార్యాలయంలో జనసందోహం... ఘనంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ జన్మదిన వేడుకలు





## రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చిన నాయకులు, అభిమానులు గజమాలలతో, శాలువాలతో మంత్రి ఫరూక్ కి ఘన సన్మానం

**నంద్యాల సిటీ బ్యూరో మే 15 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలోని రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి. ఫరూక్ గారి క్యాంపు కార్యాలయం శుక్రవారం శుభాకాంక్షలు తెలపడానికి వచ్చిన అభిమానులు, కార్యకర్తలతో కిక్కిరిసిపోయింది. మంత్రి ఫరూక్ గారి 76 వ జన్మదినాన్ని పురస్కరించుకుని కార్యాలయం వద్ద పండుగ వాతావరణం నెలకొంది. కేవలం నంద్యాల నియోజకవర్గం నుండే కాకుండా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నలుమూలల నుండి పార్టీ నాయకులు, మైనారిటీ సంఘాల ప్రతినిధులు మరియు అభిమానులు భారీగా తరలివచ్చారు. మంత్రి ఫరూక్ గారికి పుష్పగుచ్ఛాలు అందజేసి, కేక్ కట్ చేయించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అభిమానులు, కార్యకర్తలు మంత్రి ఫరూక్ గారిని గజమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆయన రాజకీయ ప్రస్థానాన్ని, నియోజకవర్గానికి ఆయన చేస్తున్న సేవలను గుర్తుచేసుకుంటూ జేజేలు పలికారు. తనపై చూపిస్తున్న అపారమైన ప్రేమకు, అభిమానానికి మంత్రి ఫరూక్ గారు కృతజ్ఞతలు తెలిపారు .ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులు, ముఖ్యమంత్రి గారి సహకారంతో నంద్యాల అభివృద్ధికి, మైనారిటీల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. నా పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చి నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటాను అని తెలిపారు ఈ వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొని మంత్రి ఫరూక్ గారికి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# మూలమట్టం క్షేత్రంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్ జన్మదిన వేడుకలు





## ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి ఫరూక్ సేవా దృక్పథంతో రక్తదాన శిబిరం ప్రారంభం

**నంద్యాల సిటీ బ్యూరో మే 15 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన మూలమట్టం దేవస్థానంలో రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ 76వ జన్మదిన వేడుకలు శుక్రవారం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. దేవస్థానం చైర్మన్ పసుపులేటి నారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. జన్మదినాన్ని పురస్కరించుకుని మంత్రి ఫరూక్ మూలమట్టం దేవస్థానాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం లభించింది. అనంతరం ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన ప్రార్థించారు.

**రక్తదాన శిబిరం ప్రారంభం** మంత్రి ఫరూక్ పుట్టినరోజును పురస్కరించుకుని మానవతా దృక్పథంతో ఏర్పాటు చేసిన బృహత్తర రక్తదాన శిబిరాన్ని మంత్రి ఫరూక్ ప్రారంభించారు. రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచిన యువతను, నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో చైర్మన్ పసుపులేటి నారాయణ, ఇతర ముఖ్య నేతలు మరియు అభిమానుల సమక్షంలో మంత్రి తన 76వ పుట్టినరోజు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తల కోలాహలం, శుభాకాంక్షల నినాదాలతో ఆలయ పరిసరాలు మిన్నంటాయి. చైర్మన్ పసుపులేటి నారాయణ మాట్లాడుతూ నంద్యాల అభివృద్ధి ప్రదాత, పేదల పెన్నిధి మంత్రి ఫరూక్ గారు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా వర్ధిల్లాలని మూలమట్టం స్వామివారిని వేడుకున్నాము. వారి నాయకత్వంలో నియోజకవర్గం మరిన్ని విజయాలు అందుకోవాలని ఆకాంక్షిస్తూ

ఈ సేవా కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు ఈ వేడుకల్లో దేవస్థాన కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## .రైల్వే స్టేషన్లో పర్యావరణ ప్రచార పోస్టర్ ను ప్రారంభించిన ఎంపీ నాగరాజు

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....**పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు... ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రైల్వే శాఖ ఆధ్వర్యంలో మూడు వారాల పాటు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమం ప్రచార పోస్టర్ తో పాటు, సోషల్ మీడియాలో ప్రయాణికుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి, వాతావరణ మార్పుల థీమ్ తో ఏర్పాటు చేసిన ప్రత్యేక సెల్ఫీ బూత్ ను ఆయన ప్రారంభించారు...అనంతరం ప్లాస్టిక్ వ్యర్థలను తగ్గించడానికి రైల్వే ఉద్యోగులు, ప్రయాణికులతో ప్రతిజ్ఞ చేయించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలన్నారు...ప్రతి ఒక్కరూ ఒక్కో మొక్కను నాటి సంరంక్షిస్తే, భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించిన వారమవుతామని ఎంపీ తెలిపారు...ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాసరావు, స్టేషన్ మాస్టర్ శ్రీధర్, నగర ఆరోగ్య మరియు మలేరియా ఇన్స్పెక్టర్, మరియు రైల్వే ఉద్యోగులు పాల్గొన్నారు..




# వ్యవసాయ విస్తరణలో సమర్థమంతంగా పనిచేయాలి- డీపీఎం శ్రీనివాసులు

### - ప్రకృతి వ్యవసాయంపై బీఆర్సీలకు శిక్షణ



**నంద్యాల సిటీ బ్యూరో మే 15 (నంది పత్రిక ):** గ్రామ స్థాయిలో రైతులకు అవసరమైన జీవా మృతాలు, కషాయాలు, బయో ఇన్ పుట్స్ అందించడంలో బిఆర్ సిలు కీలకపాత్ర పోషిస్తాయని ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయ విస్తరణలో బి ఆర్ సి యజమానులు సమర్థవంతంగా పనిచేయడానికి శిక్షణ ఎంతో దోహదపడతాయని చెప్పారు. ప్రకృతి వ్యవసాయ "జిల్లా ప్రాజెక్ట్ నిర్వహణ విభాగం"లో మండల స్థాయి నోడల్ బయో ఇన్పుట్ రిసోర్స్ సెంటర్ (బీఆర్సీ) యజమానులకు మూడు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ప్రకృతి వ్యవసాయాన్ని మరింత బలోపేతం చేయడం, రైతులకు నాణ్యమైన బయో ఇన్పుట్స్ అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా ఈ శిక్షణలను నిర్వహిస్తున్నామ రు. శిక్షణ మొదటి రోజు ప్రకృతి వ్యవసాయ జాతీయ మిషన్, ఎల్ నినో ప్రభావం, పీఎండీఎస్ (ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్) ప్రాముఖ్యత, ప్రకృతి వ్యవసాయ మోడల్స్ వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించినట్లు తెలిపారు. అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని" తెలిపారు. కార్యక్రమంలో అదనపు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అబ్దుల్ సలాం, యన్ యఫ్ ఏ ట్రాన్స్ఫర్మేషన్ కమ్యూనికేషన్, డీపీఎంయూ సిబ్బంది, ఎన్ఎఫ్ఏలు, రిసోర్స్ పర్సన్స్, బీఆర్సీ యజమానులు పాల్గొన్నారు.



## మే 19 డోన్ లో మినీ మహానాడు, మే 27-29న మహానాడు విజయవంతం చేయాలి-కోట్ల సుజాతమ్మ పిలుపు.




**బేతంచెర్ల మే 15 ( నందిపత్రిక ) .** బేతంచర్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణ మరియు మండల నాయకులు, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో సుజాతమ్మ మాట్లాడుతూ, ఈ నెల మే 27, 28, 29 తేదీలలో నెల్లూరు జిల్లాలో ఘనంగా నిర్వహించనున్న, తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి నియోజకవర్గం నలుమూలల నుండి పెద్ద ఎత్తున ప్రజలు, అభిమానులు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు తరలివచ్చి మహానాడును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మహానాడు పార్టీకి అత్యంత ప్రతిష్టాత్మకమైన కార్యక్రమమని, పార్టీ సిద్ధాంతాలు, భవిష్యత్ కార్యాచరణ ప్రజలకు తెలియజేసే వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త మహానాడు విజయవంతం కోసం సమన్వయంతో పని చేయాలని సూచించారు. అదేవిధంగా, మే 19న డోన్ పట్టణంలోని సాయి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించనున్న, డోన్ నియోజకవర్గ మినీ మహానాడు కార్యక్రమాన్ని కూడా ఘన విజయం సాధించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. గ్రామ స్థాయి నుండి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య టిడిపి మండల, పట్టణ నాయకులు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంఎల్ఏ భూమా అఖిల ప్రియా గారి ఆదేశాల మేరకు మంగళగిరి టిడిపి పార్టీ టిడిపి ఆఫీస్ కు చేరిన సిరివెళ్ల మండలం యూనిట్ ఇంచార్జీలు.



**సిరివెళ్ల (నంది పత్రిక)** ఆళ్లగడ్డ శాసనసభ్యురాలు భూమా అఖిల ప్రియ గారి ఆదేశాల మేరకు సిరివెళ్ల మండల యూనిట్ ఇంచార్జీలు అయినటువంటి నీటి సంఘం చైర్మన్ సుర రామ గుంపుర మాను దీన్నే ప్రతాపరెడ్డి వీరారెడ్డి పల్లె కొండమడుగుల శ్రీనివాసరెడ్డి సిరివెళ్ళకు చెందిన ఎం రసూల్ తదితరులు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ ఆఫీస్ చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మహానాడు పార్టీ యొక్క అభివృద్ధి సంక్షేమ పథకాలు యూనిట్ పరిధిలోని కార్యకర్తల సమస్యలు తదితర అంశాల గురించి ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ గారి సారథ్యంలో చర్చించడం జరుగుతుందని అన్నారు.

## టిడిపి సీనియర్ నాయకుడు గురుమూర్తి మృతదేహానికి నివాళులు అర్పించిన కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి

**సిరివెళ్ల (నంది పత్రిక)** సిరివెళ్ల మండలం ఇసుకపల్లి గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి కార్యకర్త పి గురుమూర్తి గారు నిన్న మండల పరిధిలోని ఎర్రగుంట్ల గ్రామంలో జరిగిన వివాహ కార్యక్రమానికి హాజరై తిరిగి వస్తుండగా వెంకటాపురం గ్రామ సమీపంలో కారు, బైక్ ఢీకొన్న ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషాద వార్త తెలుసుకున్న రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి గారు ఇసుకపల్లి గ్రామానికి చేరుకొని గురుమూర్తి గారి భౌతికకాయానికి నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ ధైర్యంగా ఉండాలని, పార్టీ తరఫున అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి గారు తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, మండల పరిధిలోని పలువురు నాయకులు మరియు గ్రామస్తులతో మాట్లాడుతూ "గురుమూర్తి వంటి నిబద్ధత కలిగిన మంచి కార్యకర్తను ప్రమాదవశాత్తు కోల్పోవడం ఎంతో బాధాకరం" అని తెలిపారు. గురుమూర్తి గారి మృతిపట్ల పలువురు నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.



## ప్రజల సమస్యలకు త్వరగా పరిష్కారం చూపండి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

### ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 'షైనింగ్ స్టార్' పురస్కారాల ప్రదానం




**బనగానపల్లె మే 15 నందిపత్రిక :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు బనగానపల్లె పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో వివిధ వర్గాల ప్రజల నుంచి వచ్చిన పలు అర్జీలను మంత్రి స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. న్యాయబద్ధమైన సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని బాధితులకు హామీ ఇచ్చారు. అర్జీల స్వీకరణ కార్యక్రమంలో మంత్రి స్పందించిన తీరుపై ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల కోసం గతంలో నిర్వహించిన "షైనింగ్ స్టార్స్" కార్యక్రమానికి వివిధ కారణాలతో హాజరు కాలేకపోయిన విద్యార్థులకు మంత్రి ప్రత్యేకంగా నగదు పురస్కారాలు, ప్రశంస పత్రాలు, మెమొంటోలు అందజేశారు. తన సొంత నిధుల నుంచి ఒక్కో విద్యార్థికి రూ.10,000 నగదు బహుమతిని ప్రదానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## ఉత్సవాలకు సన్నద్ధమైన ఎల్లమ్మ తల్లి ఆలయం..

### యర్రగుంట్లలో గ్రామ దేవతకు విశేష బోనాలు పూజా ఉత్సవ కార్యక్రమాలు.

### 21 నుండి 24 వరకు విశేష పూజా కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు.



**శిరివెళ్ల (నంది పత్రిక) :-** యుగ,యుగాలుగా తరతరాలుగా పాడిపంటలను పిల్లా, పాపలను సకల మానవాళి శ్రేయస్సు కై సృష్టిలో అభిరుభవించిన గ్రామ దేవతలలో ప్రధానమైనటువంటి అమ్మవారు ఎల్లమ్మ తల్లి. ఈ మహిమాన్వితమైనటువంటి అమ్మవారు కొలువుదీరిన యర్రగుంట్లలో ఎల్లమ్మ తల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా భక్తులు ఉత్సవాలకు సన్నద్ధం అయ్యారు. ఆలయాన్ని అత్యంత ఆధ్యాత్మిక వైభవం ఉట్టిపడేలా విద్యుత్ దీపాలంకరణతో ఉత్సవాలకు సంసిద్ధం చేశారు. మే 21న ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా యజ్ఞ హోమాలు, అభిషేకాలు, కుంకుమార్చన, కాయ కర్పూరం వంటి విశేష పూజా కార్యక్రమాలతో ప్రారంభం అవుతుందని 21న హాజరయ్యే ప్రతి ఒక్కరికి ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు గ్రామ పెద్దలు ప్రజలు తెలియజేశారు. 24 మే నెల ఆదివారం కోరిన కోరికలు తీర్చుతూ కొంగు బంగారమై విరాజిల్లుతూ ఉన్న చల్లని తల్లి ఎల్లమ్మ అమ్మవారికి బోనాల సమర్పణ అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. మే24 న సైతం విశేష పూజా కార్యక్రమాలతో పాటు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని చల్లని తల్లి దీవెనలు పొందాలని ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ప్రజలు పిలుపునిచ్చారు.

## నాగలాపురం సుంకుల పరమేశ్వరి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా...ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూలు నంది పత్రిక బ్యూరో...** కర్నూలు జిల్లా గూడూరు మండలం కె.నాగలాపురంలోని సుంకుల పరమేశ్వరి ఆలయ నూతన ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమంలో కోడుమూరు ఎం.ఎల్.ఏ బొగ్గుల దస్తగిరితో కలిసి కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు... ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం సుంకుల పరమేశ్వరి ఆలయ అభివృద్ధిని పూర్తిగా విస్మరించడంతో పాటు ఆలయంలో అవినీతి, అరాచకాలకు పాల్పడిందని మండిపడ్డారు.. తన ఎంపీ నిధులతో ఆలయాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానన్న ఆయన.. నూతన ధర్మకర్తల మండలి సభ్యులు అమ్మవారి దర్శనాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు... అంతకు ముందు సుంకుల పరమేశ్వరి అమ్మవారిని ఎం.ఎల్.ఏ తో కలిసి ఎంపీ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు..

## ఈనెల 20న మండల సర్వసభ్య సమావేశం.



**రుద్రవరం ప్రతినిధి మే 15 (నంది పత్రిక):** ఈనెల 20వ తేదీన రుద్రవరం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ సర్వసభ్య సమావేశం 20వ తేదీన ఉదయం 10:30 కు మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు మబ్బు బాలస్వామి అధ్యక్షతన సమావేశము ప్రారంభమవుతుందన్నారు. ఈ సమావేశానికి మండలంలోని ఎంపీటీసీ సభ్యులు కోఆప్షన్ సభ్యులు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు మండలంలోని ఆయా శాఖల అధికారులు వారి వారి ప్రగతి నివేదికలతో సమావేశానికి సకాలంలో హాజరుకావాలని ఎంపిడిఓ తెలిపారు.

# ప్రథమ నంది దేవస్థానంలో ఘనంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ జన్మదిన వేడుకలు

### ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి ఫరూక్ భక్తుల సౌకర్యార్థం నూతన వసతి గృహాల ప్రారంభోత్సవం

**నంద్యాల సిటీ బ్యూరో మే 15 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలోని చారిత్రాత్మక ప్రథమ నంది దేవస్థానంలో రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ 76 వ జన్మదిన వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. దేవస్థానం చైర్మన్ చలం బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మంత్రి ఫరూక్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆలయానికి చేరుకున్న మంత్రి ఫరూక్ కి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. లోకకల్యాణార్థం మరియు రాష్ట్ర అభివృద్ధిని కాంక్షిస్తూ మంత్రి ఫరూక్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆయనకు ఆశీర్వచనాలు అందజేశారు.

**వసతి గృహాల ప్రారంభించిన మంత్రి ఫరూక్** దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల సౌకర్యార్థం దేవస్థాన ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన వసతి గృహాలను మంత్రి ఫరూక్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆలయ అభివృద్ధికి పాలక మండలి చేస్తున్న కృషిని ఆయన ఈ సందర్భంగా అభినందించారు. తన 76వ పుట్టినరోజు సందర్భంగా చైర్మన్ చలం బాబు, ఇతర నాయకులు మరియు అభిమానుల సమక్షంలో మంత్రి ఫరూక్ కేక్ కట్ చేశారు. కార్యకర్తలు ఆయనకు పూలమాలలు వేసి, గజమాలతో ఘనంగా సత్కరించారు. చైర్మన్ చలం బాబు మాట్లాడుతూ నంద్యాల గడ్డపై వివాదరహితుడిగా, ప్రజా నాయకుడిగా పేరుగాంచిన గౌరవ మంత్రి ఫరూక్ గారు 76వ ఏట అడుగుపెట్టడం మా అందరికీ సంతోషకరం అన్నారు . ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని, ప్రథమ నందీశ్వరుని ఆశీస్సులు ఆయనపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది రామచంద్రరావు , రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డాక్టర్ జి రామకృష్ణారెడ్డి , ఎస్.డి.ఆర్ స్కూల్స్ అధినేత కొండారెడ్డి, టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ ఎండి ఫయాజ్ మరియు దేవస్థాన పాలక మండలి సభ్యులు, తెలుగుదేశం పార్టీ ప్రముఖ నాయకులు, పట్టణ ప్రముఖులు , పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



## టీడీపీ సీనియర్ నేత మృతికి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి నివాళి



**బనగానపల్లె మే 15నందిపత్రిక** బనగానపల్లె మండలం సాధుకొట్టం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు సంగు శ్రీనివాసరెడ్డి అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి శుక్రవారం వారి స్వగృహానికి చేరుకుని భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన చేసిన పార్టీ సేవలను మంత్రి స్మరించుకున్నారు.

**అభివృద్ధి పనుల పరిశీలన** సాధుకొట్టం గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను శుక్రవారం మంత్రి పరిశీలించారు. గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్ల పనులను పరిశీలించి, నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం బనగానపల్లె మండలంలోని యాగంటి ఆలయానికి సమీపంలోని పాతపాడు గ్రామంలో నిర్మిస్తున్న నూతన ముఖద్వారం పనులను మంత్రి పరిశీలించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. బనగానపల్లె ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను మంత్రి పరిశీలించారు. ప్లాంట్‌లో నీటిని శుద్ధి చేసే యంత్రాల పనితీరు, నిర్వహణ విధానం, మంచినీటి నాణ్యతపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందేలా ప్లాంట్‌ను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ జన్మదిన వేడుకలు



**నంద్యాల సిటీ బ్యూరో మే 15 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలోని రైతు నగరంలో రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు ఆధ్వర్యంలో ఆయన నివాసంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంత్రి ఫరూక్ జన్మదినాన్ని పురస్కరించుకుని హరిబాబు నివాసం వద్ద అభిమానులు, కార్యకర్తలు మరియు నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వృద్ధుల ఆశ్రమంలో టిఫిన్ కార్యక్రమాన్ని నిర్వహించి వారితోపాటు మంత్రి ఫరూక్, చైర్మన్ హరిబాబు కలిసి టిఫిన్ చేశారు ఈ సందర్భంగా గుంటుపల్లి హరిబాబు మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ అభివృద్ధిలోనూ, మైనారిటీల సంక్షేమంలోనూ మంత్రి ఫరూక్ పోషిస్తున్న పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మార్కెట్ యార్డ్ పాలక మండలి సభ్యులు మరియు భారీ సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన మంత్రి

### రూ.21 లక్షలకు పైగా ఆర్థిక సహాయం అందజేసిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

**బనగానపల్లె, మే 15 నందిపత్రిక** ముఖ్యమంత్రి సహాయ నిధి (సి ఎం ఆర్ ఎఫ్ ) కింద మంజూరైన చెక్కులను రాష్ట్ర రోడ్లు & భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి శుక్రవారం బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 53 మంది లబ్ధిదారులకు మొత్తంగా రూ.21,04,380 విలువైన చెక్కులను మంత్రి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం వైద్య సహాయం పొందిన బాధితుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి, వారి యోగక్షేమాలను మంత్రి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు కల్పతరువుగా మారిందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలను ఆదుకుంటున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో రాష్ట్రంలో సీఎంఆర్ఎఫ్ సమర్థవంతంగా అమలవుతోందన్నారు. కుల, మత, ప్రాంత, పార్టీ భేదాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎంఆర్ఎఫ్ అందిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు కూటమి ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తోందని చెప్పారు. వైద్య చికిత్స కోసం పేదలకు కనీవినీ ఎరుగని రీతిలో సహాయం అందిస్తున్నామని తెలిపారు. అలాగే కూటమి ప్రభుత్వంలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల అభిప్రాయాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మద్దతు ధరల నిర్ణయాన్ని పునసమీక్షించాలి

## - డాక్టర్ స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం మద్దతు ధర ప్రకటించి చట్టబద్ధత కల్పించాలి-కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమ్ములయ్య

**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు ఏమాత్రం రైతాంగాన్ని గిట్టుబాటు కాదని, పెరుగుతున్న సాగు ఖర్చులు దృష్టిలో పెట్టుకొని మద్దతు ప్రకటించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమ్ములయ్య కేంద్ర ప్రభుత్వ విధానాలపై ధ్వజమెత్తారు. కర్నూలులోని సిపిఐ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం,ఆంధ్రప్రదేశ్ రైతుసంఘాల జాయింట్ గా విలేకరుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో కౌలురైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య,ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం కర్నూలు జిల్లా అధ్యక్ష,కార్యదర్శిలు కె.నాగేంద్రయ్య, పి.పంపన్ గౌడ్ ,కౌలురైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.తిమ్మయ్య, రైతు సంఘం నాయకులు చదువుల కాశీనాథ్, బి.రాముడు,కురవ ప్రతాప్ తదితర తదితరుల విలేకరుల సమావేశం నిర్వాహించారు.ఈ సందర్భంగా పి.జమలయ్య మాట్లాడుతూ క్వింటా ధాన్యానికి సి2+ 50% కలిపితే రూ.3662 ఉండాలి కానీ రూ.2441 నిర్ణయించారని దీని వల్ల ప్రతి క్వింటాకు రూ.1221 నష్టం జరుగుతుందన్నారు.క్వింటా పత్తికి రూ.12401 నిర్ణయించాలి కానీ రూ.8267 నిర్ణయించి చేతులు దులుపుకొన్నారని దీంతో ప్రతి క్వింటాకు రూ. 4134లు రైతులకు నష్టమని ,వేరుశనగ క్వింటాకు రూ. 12,400 నిర్ణయించాల్సి ఉండగా కేవలం రూ.8267 నిర్ణయించారని దీని వల్ల క్వింటాకు రూ.4134 నష్టం జరుగుతుందని మొక్కజొన్న క్వింటాకు రూ.3474 నిర్ణయించాల్సి ఉండగా కేవలం రూ.2410 మాత్రమే నిర్ణయించి ప్రతి క్వింటాకు రూ.1064 నష్టం చేస్తున్నారని మండి పడ్డారు. ఈ విధంగా ఒక ఖరీఫ్ సీజన్లోనే మూడు లక్షల కోట్లు రైతాంగం నష్ట పోతుందని నిపుణుల అంచనా వేశారు చెప్పారు.నిర్ణయించిన మద్దతు ధరలను పునసమీక్షించి డాక్టర్ స్వామినాథన్ సిపార్సుల మేరకు సమగ్ర ఉత్పత్తి వ్యయానికి 50శాతం (సి2+50%) అదనంగా కలిపి మద్దతు ధరలు నిర్ణయించాలని,వాటికి చట్టబద్ధత కల్పించి రైతుల ఆదాయం పెంచే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వారం రోజులు క్రితం ఎరువులు ధరలను పెంచుకోవడానికి కంపెనీలకు అనుమతి ఇవ్వటం చాలా దుర్మార్గమన్నారు. పెరిగిన ఎరువుల ధరలను పరిశీలిస్తే 45 కేజీల కాంప్లెక్స్ ఎరువుల బస్తా రూ.200 నుంచి రూ.325 వరకు పెరిగాయి. దీనివల్ల రాబోయే ఖరీఫ్ లో సాగు భారంగా మారనున్నదన్నారు.16-16-16- రకం ఎరువు రూ.1675 నుంచి రూ.2050 వరకు అంటే 375 వరకు పెరిగింది.16-20-0-13 రకం రూ.1400 నుంచి1750 పెంచడం వల్ల రూ.350 అధనపు భారం పడుతుంది.15-15-013 రకం రూ.1650 నుంచి 1950 వరకు అంటే రూ.300 వరకు పెరిగింది.ఈ విధంగా 18 శాతం నుంచి 25% వరకు ఎరువులు ధరలు పెరిగినాయన్నారు.పెరిగిన ఎరువుల ధరలను వెంటనే తగ్గించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు ఖరీఫ్ సీజన్ ప్రారంభకాక ముందే రాయలసీమ జిల్లాల్లో ముఖ్యంగా కర్నూలు జిల్లాలో నకిలీ విత్తనాలు విచ్చలవిడిగా అమ్ముతున్నారని ప్యాకెట్ లో 450 గ్రాముల పత్తి విత్తనాలు ఉండవలసి ఉండగా ఇందులో 100 గ్రాములు తగ్గిస్తున్నారని మరో 100 గ్రాములు కల్తీ,నాసిరకం విత్తనాలు కలుపుతున్నారని ,ధర కూడా ఇష్టం వచ్చినట్టు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఇవే కాకుండా ప్రభుత్వ అనుమతి లేని బీటీ 3 విత్తనాలు కూడా రైతులకు అంట కదుతున్నారు. వ్యవసాయ శాఖ నామాత్రపు తనిఖీలు నిర్వహిస్తోంది. నకిలీ,కల్తీ విత్తనాలు అమ్ముతున్న షాపుల పైన గాని ,తయారు చేసిన కంపెనీ యజమానులపై గాని ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు.90 శాతం సబ్సిడీతో వేరుశనగ, విత్తనాలు రైతుకు అవసరమైన మేరకు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయాలని ,జిల్లా మొత్తంగా విస్తృతంగా తనిఖీలు నిర్వహించి అక్రమాలకు,అవినీతికి పాల్పడుతున్న విత్తన కంపెనీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. రైతు సంఘం అధ్యక్ష,కార్యదర్శిలు నాగేంద్రయ్య,పంపన్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పంట కాలవలలో పూడికలు తీయించాలని, గుర్రపు డెక్క,తూటికాడ తొలగించాలని డిమాండ్ చేశారు. కర్నూలు జిల్లాలో హెచ్ ఎల్ సి, ఎల్ ఎల్ సి కాలువలను ఆధునికరించాలని, హంద్రీ నీవా పైన నిర్మిస్తున్న పందికోన రిజర్వాయర్ ఎడమ, కుడి ప్రక్కల కాలవలను నిర్మాణాలు చేపట్టి ఖరీఫ్ చేసిన నాటికి నీరు అందించాలని డిమాండ్ చేశారు. అన్ని పంటలకు పెరిగిన ఉత్పత్తి ఖర్చులను దృష్టిలో పెట్టుకొని స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం సున్నా వడ్డీకే పంట రుణాలు అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.పత్తి పండించడానికి లక్ష రూపాయలు, వేరుశనగకు రూ.65వేలు, ఉల్లి పంటకు లక్ష రూపాయలు కంది పంటకు రూ.40వేలు చొప్పున పంటరుణాలు రైతాంగానికి అందించాలను విజ్ఞప్తి చేశారు. కౌలురైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.తిమ్మయ్య మాట్లాడుతూ గ్రామ సభలు నిర్వహించి భూ యజమానితో ప్రమేయం లేకుండా కౌలురైతులందరికి కౌలు గుర్తింపు కార్డులు జారీ చేయాలని, అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయాలని, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు అందించాలని డిమాండ్ చేశారు.




# రాష్ట్రంలో గుంతలు లేని రహదారులే లక్ష్యం మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి





## మహానందిలో రూ.7 కోట్ల 90 లక్షలతో నిర్మించిన రహదారి ప్రారంభం

## 2000 కోట్లతో రహదారులపై బ్రిడ్జిల నిర్మాణానికి ప్రణాళిలు

## బుక్కాపురంలో లో లెవెల్ వంతెనపై బ్రిడ్జి నిర్మాణానికి రూ.2.50 కోట్లు..

**మహానంది మే 15 (నంది పత్రిక):-** రాష్ట్రంలో గుంతలు లేని రహదారులే లక్ష్యమని రోడ్లు, భవనాలు,పెట్టుబడులు శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.మహానంది నుంచి బోయలకుంట్ల మెట్ట వరకు రూ.7. కోట్ల 90 లక్షలు నిధులతో నిర్మించిన నూతన రహదారిని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డితో కలిసి ప్రారంభించారు. అంతకు ముందుగా మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారిని ఎమ్మెల్యే బుడ్డాతో దర్శించుకున్నారు.ముందుగా వీరికి ఈవో శ్రీనివాస్ రెడ్డి ఆలయం మర్యాదలతో స్వాగతం పలికారు.వీరు స్వామి అమ్మవార్లను దర్శించుకుని అభిషేకార్చన పూజలు నిర్వహించారు.దర్శనం అనంతరం ఈవో స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. మహానంది అభివృద్ధిపై మంత్రికి ఎమ్మెల్యే వివరించారు. మీడియా సమావేశంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తుందన్నారు.రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ఇప్పటికే రూ.3000 కోట్లతో రహదారి పనులు చేపట్టి పూర్తి చేసామన్నారు.2000 కోట్లతో రోడ్లపై నూతనంగా బ్రిడ్జిలను నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. మహానంది మండలం బుక్కాపురం గ్రామం దగ్గర నంద్యాల మహానంది రహదారిపై ఉన్న లో లెవెల్ వంతెనకు 2.50 కోట్లతో బ్రిడ్జి నిర్మిస్తామన్నారు. శ్రీశైలం నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. గత ఐదు సంవత్సరాలలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేసిందన్నారు. కనీసం రహదారులపై గుంతలు పూడ్చలేని స్థితిలో పరిపాలన కొనసాగిందన్నారు. 2014 - 2019 వరకు 2019 - 2024 వరకు 2024 నుంచి 2026 వరకు రాష్ట్రంలో ఏ విధంగా పరిపాలన కొనసాగుతుందని ప్రజలే గమనించాలన్నారు. మంత్రి నారా లోకేష్ విద్యావ్యవస్థలో నమూలా మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్య కొనసాగుతుందన్నారు. మహానంది బోయలకుంట్ల మెట్ట రహదారిపై విద్యుత్ స్తంభాలు అడ్డుగా ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని మీడియా ప్రతినిధులు మంత్రి దృష్టికి తీసుకురాగా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, ఎమ్మార్వో రమాదేవి,ఎంపీడీవో మహబూబ్ దౌలా, సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ ఐ రామ్మోహన్ రెడ్డి,టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్యామల జనార్దన్ రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు కంచర్ల శివశంకర్ చౌదరి, క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ భాష్యం రాముడు గౌడ్,మాజీ ఎంపీపీ నాగభూపాల్ రెడ్డి, టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు ఉల్లి మధు, బీజేపీ మండల అధ్యక్షుడు కేఈ కిరణ్ కుమార్ గౌడ్, టీడీపీ నాయకులు మాజీ ధర్మకర్త గంగిశెట్టి మల్లికార్జున, పాశం రాజు,కుంచెపు రమణ, లక్ష్మీనారాయణ గౌడ్ ,ఆర్ అండ్ బి అధికారులు ,వివిధ శాఖల అధికారులు, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.



# అమరజీవి కామ్రేడ్ నక్కే రామన్నకు ఘన నివాళి

**బనగానపల్లె, మే 15 నందిపత్రిక** అమరజీవి కామ్రేడ్ నక్కే రామన్న 36వ వర్ధంతి సందర్భంగా బనగానపల్లె పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా ఆయనకు నివాళులర్పించారు. నాయకులు రామన్న చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు, మండల కార్యదర్శి శివయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సుబ్బారెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎర్రిస్వామి, చేతివృత్తిదారుల సంఘం బనగానపల్లె కార్యదర్శి శివనాగయ్య, సిపిఐ మండల సమితి సభ్యులు సుబ్రహ్మణ్యం, రవి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ కామ్రేడ్ నక్కే రామన్న ప్రజల హక్కుల కోసం చేసిన పోరాటాలు ఆదర్శప్రాయమని కొనియాడారు. యువత ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.



# మృతున్ని కుటుంబానికి అండగా ఉంటాం

**మంత్రాలయం , మే 15,(నంది) :** మంత్రాలయం మండలం వి. తిమ్మాపురం గ్రామానికి చెందిన ఉల్లిగప్ప రోజు వారీ కూలి పనుల నిమిత్తం మంత్రాలయంలో పని చేస్తుండగా ప్రమాదవశాత్తు గొడ కూలి పడి ఉల్లిగప్ప తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. ఈ విషయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి దృష్టికి వెళ్లడంతో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వైఎస్సార్సీపీ నేత వై. ప్రదీప్ రెడ్డి వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి / మండల ఇన్ చార్జ్ సి. వి. విశ్వనాథ్ రెడ్డి ఆస్పత్రి వద్ద కు చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి తక్షణ సహాయం కింద రూ 10 వేల నగదును అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని అధైర్య పడొద్దని హామి ఇచ్చారు.



# పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు



**కర్నూలు నంది పత్రిక బ్యూరో.....** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా జడ్జి మరియు అధ్యక్షులు జి. కబర్థి సూచనల మేరకు శుక్రవారం న్యాయ సేవా అధికార సంస్థ, కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి, స్థానిక కల్లూరు ముజఫర్ నగర్ నందుగల సచివాలయం నందు పోక్సో యాక్ట్ పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ జాగృతి పథకం 2025 కింద "సురక్షిత బచ్పన్- సురక్షిత్ భవిష్య" పై అవగాహన కల్పించారు. అక్కడి గల పిల్లలకు పోక్సో యాక్ట్ పై అవగాహన కల్పించారు. లైంగిక నేరాల నుండి రక్షణ చట్టం 2012 ప్రకారం పిల్లల పై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు కలవని తెలిపారు. 18 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడకుండా ఈ పోక్సో యాక్ట్ ఉపయోగ పడుతుందని తెలిపారు.ఈ పోక్సో కేసుల ను త్వరిత గతిన పరిష్కరించేశీదుకు ప్రత్యేక కోర్ట్ కలదని తెలిపారు. పిల్లలకు ఏదయినా సమస్య వస్తే లీగల్ సర్వీసెస్ టోల్ ఫ్రీ నెంబర్ 15100 కాల్ చేస్తే వారి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద మాట్లాడుతూ కిషోర్ వికాసం క్రింద బాల్యవివాహాల వల్ల జరిగే నష్టా లను గురించి వివరించారు. కర్నూలు సిడిపిఓ అనురాధ చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్. 1098,మహిళా హెల్ప్ లైన్ నెంబర్. 181,పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్. 112 ల గురించి పిల్లలకు వారి తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం బాల్య వివాహాల వ్యతిరేక ప్రతిజ్ఞను పిల్లలతో చేపించారు.ఈ సదస్సు లో ఐసీడీస్ జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద, సిడిపిఓ అనురాధ, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ శివరామచంద్రరావు పాల్గొన్నారు.

# రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ కాలుష్య బాధిత రైతులకు న్యాయం చేయాలి

## మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డితో సీపీఐ, రైతు సంఘం



**బనగానపల్లె, మే 15 నందిపత్రిక** కొలిమిగుండ్లలోని రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ కాలుష్యంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ సీపీఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డితో చర్చలు జరిపారు.సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కే. రామాంజనేయులు, నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు ఆధ్వర్యంలో రైతులతో కలిసి మంత్రిని కలిసి సమస్యలను వివరించారు. అనంతరం బనగానపల్లె పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో మండల కార్యదర్శి శివయ్య అధ్యక్షతన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కే. రామాంజనేయులు మాట్లాడుతూ రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ కాలుష్యంతో నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని కోరుతూ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని రెండోసారి కలిసినట్లు తెలిపారు. ఈ నెల 30న కొలిమిగుండ్ల తహసీల్దార్ కార్యాలయంలో ఫ్యాక్టరీ యాజమాన్యం, రైతులు, ఆర్డీవో, వ్యవసాయ శాఖ, కాలుష్య నియంత్రణ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి శాశ్వత పరిష్కారం చూపుతామని మంత్రి హామీ ఇచ్చినట్లు వెల్లడించారు.గత నెల 10న రాంకో ఫ్యాక్టరీ ముట్టడికి సీపీఐ, రైతు సంఘం పిలుపునివ్వగా జిల్లా ఎస్పీ, మంత్రి చర్చల ద్వారా సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమించుకున్నట్లు తెలిపారు.సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు మాట్లాడుతూ రాంకో సిమెంట్ ఫ్యాక్టరీకి భూములు ఇచ్చిన రైతుల కుటుంబాలకు న్యాయం చేయాలని, రైతుల పిల్లలకు ఉద్యోగాలు కల్పించి స్థానికులకు ఉపాధి అవకాశాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగేలా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. సుంకయ్య, కె. రాధాకృష్ణ, నంద్యాల జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు సుబ్బారెడ్డి, కార్యదర్శి సోమన్న, సీపీఐ సీనియర్ నాయకులు సంజీవులు, మండల కార్యదర్శి శివయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎర్రిస్వామి, రైతులు పుల్లయ్య, వినయ్, రామ్మోహన్, పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా జైలు ఆకస్మిక తనిఖీ చేసిన న్యాయమూర్తి "

**కర్నూలు నంది పత్రిక బ్యూరో.....**జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి జిల్లా కారాగారము తనిఖీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా జడ్జి జైలు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ను తనిఖీ చేసి "జైలు ఖైదీలకు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్స్" గురించి వివరించారు. ఇందులో ఒక అడ్వకేట్ ఒక ప్యారా లీగల్ వాలంటీర్ ఉంటారని, వారు ఖైదీలకు న్యాయ సహాయాలు అందిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా జైలులో ఉన్న ఖైదీలు సత్ప్రవర్తనతో శిక్షను పూర్తి చేయాలని కోరారు.ఖైధి లకు ఎవరికైనా న్యాయవాదులు లేకుంటే ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. 70 ఏళ్ళు వయస్సు పై బడిన ఖైధిలకు, అనారోగ్యంతో బాధ పడే వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తా మని త్వరగా బెయిల్ మంజూరు అయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. ఖైధి లకు అందించే ఆహారాన్ని,రేషన్ ను వారి ఆరోగ్యం గురించి తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. ఖైధి లను కోర్ట్ వాయిదా లకు కచ్చితంగా హాజరు చెయ్యాలని ఆదేశించారు.ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కర్నూలు వారిని సంప్రదించవచ్చును అన్నారు, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జైలు అధికారులు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శివ రామ చంద్ర రావు మరియు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ న్యాయ వాది సుదీప్, ప్యారా లీగల్ వాలంటీర్ హేమంత్, ట్రైనింగ్ న్యాయవాదులు మరియు పురుష మహిళా ఖైదీలు పాల్గొన్నారు.



# సంక్షోభంలో పొదుపు దేశ ప్రగతికి గెలుపు



**నంది పత్రిక:** యుద్ధ సంక్షోభం దేశ రక్షణకు పొదుపు మంత్రం కావాలి పశ్చిమాసియా తీరాల్లో కమ్ముకున్న యుద్ధ మేఘాలు చమురు ధరల సంక్షోభం దేశ ప్రగతికి అడ్డంకిగా నిలిచిన వేళ ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పొదుపు మంత్రం అందరం పాటిద్దాం.స్వయం నియంత్రణతో దేశ ఆర్థిక వ్యవస్థను కాపాడుదాం.వాహనాల వాడకం తగ్గిద్దాం.ప్రజా రవాణాను ఆశ్రయిద్ధాం.ఒకే కారులోనలుగురం ప్రయాణిద్దాంఇంధన భారాన్ని తగ్గిద్దాం.అనవసరపు ప్రయాణాలకు స్వస్తి పలుకుదాం.వర్క్ ఫ్రమ్ హోంకు ప్రాధాన్యత ఇద్దాం బంగారు కొనుగోళ్ళుఆపి విదేశీ మారకపు నిల్వలు రక్షిద్దాం.పసిడిపై మోజును ఏదాది పాటు వాయిదావేద్దాం.విదేశీ దిగుమతులు అడ్డుకుందాందిగుమతుల ప్రత్యామ్నాయ ఉత్పత్తులు పెంచుదాం.పరాయి దేశాల వంట నూనెల వాడకాన్ని తగ్గిద్దాం.స్వదేశీ నూనెలను ప్రోత్సహిద్దాం.ప్రకృతి సాగును ప్రోత్సహిద్దాం.విదేశీ విహార యాత్రలు వద్దు.స్వదేశీ పర్యటనే ముద్దు.స్వదేశీ మంత్రంతో ఆత్మనిర్భర భారతను గెలిపిద్దాం.సొంత సుఖాల కన్నా

దేశ ప్రజల శ్రేయస్సేమిన్న - జాతి అభివృద్ధే ధ్యేయంగా - స్వదేశీయే జాతి జీవనశైలిగా ఎంచుకుందాం స్వదేశీ - ఉత్పత్తులను నమ్ముదాం

స్వదేశీ ముద్దు విదేశీ వద్దు.ప్రధాని చెప్పిన ఏడు సూత్రాలు పాటించడం మన జాతీయ.బాధ్యతగా స్వీకరిద్దాం భారత దేశ ప్రతిష్ఠలు.ప్రపంచానికి చాటుదాం.పొదుపు అనే ఆయుధంతో సంక్షోభాన్ని ఎదుర్కొందాం.ఆడంబరాలు వద్దు ఆదాయాన్ని మించి వ్యయం చేయద్దుఅప్పులపాలుకావద్దు.మితవ్యయమంత్రమే మనఆర్థిక వికాస తంత్రమైప్రగతికి దిక్సూచికావాలి.మితవ్యయమేమనకురక్షణకవచంఅవుతుంది.ఆదాయాన్ని మించి ఖర్చు.చేయద్దు పొదుపుంచేసేగుణమే ప్రగతికి పురోగతికి మూలం.అవసరాల కోసం పరిమిత ధనాన్ని వాడాలి అనవసరపు కొనుగోళ్లకు దూరంగా ఉండాలి.నేటి పొదుపే రేపటికి మదుపు ఆర్థిక క్రమశిక్షణే వృద్ధికి అభివృద్ధికి దిశ దశ కావాలి.కష్టపడి సంపాదించిన ధనాన్ని దాచుకోజాగ్రత్తగా వాడుకోఆర్థిక స్వతంత్రాన్ని రక్షించుకో.అపరిమిత కోరికలకు పరిమిత వనరులకు మధ్య సంతులితను పాటించాలి సహజ వనరుల అభివృద్ధితో ఆర్థిక వ్యవస్థలో వెలుగులు నింపాలి.ప్రభుత్వం పౌరసమాజం పరిమిత ప్రత్యామ్నాయ ప్రయోజనాలున్న వనరులను అభిలషణీయంగాఉపయోగించాలి.ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి ఉత్పాదకత ఉపాధి ఆదాయాలను సృష్టించాలి.మానవ వనరుల వికాసంతోసంక్షోభాలను నివారించే శక్తి సామర్థ్యాలు పెరుగాలి.సుస్థిర ఆర్థికాభివృద్ధితో ఆర్థిక వ్యవస్థలో స్వావలంబన స్వయం స్వమృద్ధి జరగాలి.**నేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం కాలమిస్ట్ రచయిత కరీంనగర్.**

# ఎరువుల దుకాణాలను ఆకస్మిక జాయింట్ కలెక్టర్



**కల్లూరు నంది పత్రిక బ్యూరో...** కల్లూరు మండలంలోని ఎరువుల దుకాణాలను జాయింట్ కలెక్టర్ తనిఖీలు నిర్వహించారు, కల్లూరు లోని పరమేశ్వర ఏజెన్సీ, లక్ష్మీపురం గ్రామంలోని రాజ్యలక్ష్మి ఫెర్టిలైజర్ దుకాణాలలో ఈ పాస్ స్టేట్మెంట్ , ఫిజికల్ స్టాక్ మరియు స్టాక్ రిజిస్టర్ వెరిఫై చేశారు అన్ని రికార్డ్స్ కూడా అప్డేట్ మరియు సక్రమముగా ఉన్నాయని ,రోజు అలాగే , రోజు వారి అమ్మకాలను, రిజిస్టర్ నందు అప్డేట్ చేసి రైతులతో చేయాలని సూచలను ఇవ్వడము జరిగినది.ఇందులో భాగంగా సహాయ వ్యవసాయ సంచాలకులు సాలు రెడ్డి కర్నూలు వారు, మండల వ్యవసాయ అధికారి విష్ణు వర్ధన్ రెడ్డి కల్లూరు తాసిల్దార్ ఆంజనేయులు మండల అధికారులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు గొడ కూలి పడి వ్యక్తి మృతి



**మంత్రాలయం , మే 15, :-** ప్రమాదవశాత్తు గొడ కూలి పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన మంత్రాలయం లో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మంత్రాలయం మండలం వి. తిమ్మాపురం గ్రామానికి చెందిన ఉల్లిగప్ప మంత్రాలయంలో జితేంద్ర ఇంటి నిర్మాణంలో భాగంగా కాంట్రాక్టర్ గురురాజ్ దగ్గర రోజు వారీ కూలి పనుల నిమిత్తం ఇంటి పని చేస్తుండగా ప్రమాదవశాత్తు గొడ కూలి పడి ఉల్లిగప్ప (21) తలకు తీవ్రంగా గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎమ్మిగనూరు ఆసుపత్రికి తరలించారు. తండ్రి పరుశురాం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# బి కె యం యు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం లో పాల్గొన్న ఏ పి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బి సురేంద్ర యాదవ్




**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** భారతీయ కేత్ మద్దూర్ యూనియన్ భారతీయ సమితి పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కర్నూల్ రూరల్ పరిధిలోని నూతనపల్లి గ్రామంలో ఉపాధి కూలీలతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఉపాధి పనులలో సక్రమంగా కూలీలు చెల్లించకపోవడం ఎండలో పని చేయించడం వల్ల ఎంతో మందికి కళ్ళు తిరిగి పడటం జరుగుతుంది కాబట్టి పగటిపూట ఎక్కువసేపు వర్క్ చేయకుండా ఉదయం తొందరగానే ముగించేటట్టుగా చర్యలు తీసుకోవాలని ఉపాధి కూలీలతో పాటు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బి సురేంద్ర పెద్ద ఆంజనేయులు ఉదయ్ పాల్గొనడం జరిగింది

# వన్ మంత్ - ఫోర్ విజిట్ తో ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు





**ఆళ్లగడ్డ పట్టణంలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికకు విశేష స్పందన**

**- మొదటిరోజు 458 అర్జీలు స్వీకరణ**

**21 రోజులలోపు ప్రజా ఫిర్యాదుల పరిష్కారమే లక్ష్యం**

**కలెక్టర్ రాజకుమారి గణియా**

**-గ్రీవెన్స్ లేని ఆళ్లగడ్డే లక్ష్యం**

**: ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**

**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 15 నంది పత్రిక** వన్ మంత్ - ఫోర్ విజిట్, పిజిఆర్ఎస్ లో స్వీకరించిన ప్రజల ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియతో కలిసి ప్రజల నుండి నేరుగా వినతులు, ఫిర్యాదులు, సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే పీజీఆర్ఎస్ కార్యక్రమానికి దూర ప్రాంతాల ప్రజలు రావడంలో ఇబ్బందులు ఎదురవుతున్నందున, ప్రజలకు మరింత చేరువగా సేవలు అందించేందుకు ఇకపై ప్రతి శుక్రవారం నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిరంతరాయంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను వాటి స్వభావాన్ని బట్టి ఒక రోజు నుండి గరిష్టంగా 21 రోజుల లోపు పరిష్కరించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఎన్నికల నియోజకవర్గాల వారీగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని, అందులో భాగంగా మొదటిసారిగా ఆళ్లగడ్డ నియోజకవర్గంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందన్నారు. ఒక్కరోజే సుమారు 458 అర్జీలు అందాయని, వాటన్నింటినీ స్కాన్ చేసి సంబంధిత అధికారుల లాగిన్‌లకు పంపిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ప్రజల నుండి అందిన ఫిర్యాదుల్లో దాదాపు 60 శాతం భూ వివాదాలకు సంబంధించినవేనని, 25 శాతం అభివృద్ధి పనులు, రహదారులు, కల్వర్టులు, పాఠశాలల స్థల సమతలీకరణ, శ్మశాన వాటికలు వంటి అంశాలపై ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. మిగిలిన 10 నుంచి 15 శాతం వరకు వృద్ధాప్య, వికలాంగ పింఛన్లు, సదరం స్లాట్లకు సంబంధించిన సమస్యలేనని పేర్కొన్నారు. అలాగే మొదటి, రెండో శుక్రవారాల్లో ప్రజల నుండి అర్జీలు స్వీకరించి, మూడో శుక్రవారం నాటికి వాటి పరిష్కారానికి చర్యలు పూర్తి చేయాలని, నాలుగో శుక్రవారం నిర్వహించే సమీక్షలో ఎన్ని కేసులు పరిష్కరించామో, ఎన్ని పట్టాలు పంపిణీ చేశామో సమగ్రంగా పరిశీలిస్తామని కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికారులు సమర్థవంతంగా స్పందించకపోవడం వల్లే ప్రజలు జిల్లా కలెక్టర్ దాకా రావాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని, గ్రామ మరియు మండల స్థాయి అధికారులు తమ పనితీరును మెరుగు పరచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించినా, తప్పుడు సమాచారం అందించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వచ్చే శుక్రవారం ఉదయం 9 గంటలకే అధికారులు హాజరై, కనీసం 450 అర్జీల పరిష్కారంతో బాధితులకు పత్రాలు అందించేలా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ప్రభుత్వ యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ గతంలో చిన్న చిన్న పనుల కోసం ప్రజలు అధికారుల చుట్టూ ఎన్నోసార్లు తిరగాల్సి వచ్చేదని, ప్రస్తుతం అధికారులే ప్రజల వద్దకు వచ్చి సమస్యలు పరిష్కరిస్తుండటం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. అధికారులు ఎలాంటి ఒత్తిడులకు లోనుకాకుండా స్వేచ్ఛగా పని చేసే వాతావరణాన్ని ప్రభుత్వం కల్పిస్తోందని తెలిపారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఇంకా అనేక వెనుకబడిన ప్రాంతాలు ఉన్నాయని, ప్రజలు అభివృద్ధి పనులు కోరుతూ ముందుకు రావడం సంతోషకరమన్నారు. ఫిర్యాదులు లేని ఆళ్లగడ్డ, సమస్యలు లేని ఆంధ్రప్రదేశ్‌ను చూడాలన్నదే తమ లక్ష్యమని ఆకాంక్షించారు. మండలాల వారీగా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, ఎక్కువ ఫిర్యాదులను పరిష్కరించిన మండల అధికారులను ప్రోత్సాహకంగా సన్మానిస్తామని తెలిపారు. దీన్ని పోటీగా భావించి అధికారులు మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎమ్మెల్యే అఖిలప్రియ పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను వినేందుకు వరుసగా నాలుగు శుక్రవారాలు జిల్లా యంత్రాంగం మొత్తం ఆళ్లగడ్డకు రావడం ఆనందంగా ఉందన్నారు. , ఆర్డీఓ, విశ్వనాథం, డీఎస్పీ, శ్రీనివాసులు, తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి ఎంపీడీవో నూర్జహాన్ బేగం, కమిషనర్ పి కిషోర్, సిఐలు నాగరాజరావు, బివి రమణ,వివిధ శాఖల జిల్లా అధికారులు నియోజవర్గ మండల అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పాల్గొన్న అధికారులఅందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# వినాయక సాగర్ లో ఆట వస్తువులు మరమ్మత్తు చేయండి.

**ఇంచార్జి కమిషనర్ శారదా దేవి.**



**తిరుపతి బ్యూరో చీఫ్ మే 15నంది పత్రిక** నగరపాలక సంస్థ పరిధిలోని వినాయక సాగర్ లో పాడైన ఆట వస్తువులను వెంటనే మరమ్మతులు చేసి పిల్లలకు అందుబాటులోకి తేవాలని ఇంచార్జి కమిషనర్ శారదా దేవి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం నగరంలోని రైతు బజార్, న్యూ మారుతి నగర్, రాయల్ నగర్, వినాయక సాగర్ తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనులతో పాటు ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను పరిశీలించారు. నగరంలో పారిశుధ్య పనులను మరింత మెరుగ్గా చేపట్టాలని సూచించారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. వినాయక సాగర్ పరిశీలించి ఓపెన్ జిమ్, ఆట వస్తువులు మరమ్మత్తు చేయాలని అధికారులను ఆదేశించారు. స్విమ్మింగ్ పూల్ ను నిబంధనల మేరకు నిర్వహణ చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. మురుగునీటి శుద్ధి చేసే ప్లాంట్ ను మరింత బాగా నిర్వహించాలని నిర్వాహకులను ఆదేశించారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, ఏ సి పి పార్వతి ప్రియ, డిఈ రమణ, శానిటేషన్ సూపర్వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు ఉన్నారు.



# బొల్లు సిద్దయ్య 95వ జయంతి సందర్భంగా మజ్జిగ పంపిణీ





**పోరుమామిళ్ల మే 15 (నంది పత్రిక ):** కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణం లోని ఆర్టీసీ బస్టాండ్‌లో బొల్లు సిద్దయ్య గారి 95వ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రయాణికులు, పాదచారులు, ఆటో డ్రైవర్లు, కార్మికులు మరియు ఇతర ప్రజలకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండుతున్న ఎండల్లో బస్సుల కోసం వేచి ఉన్న ప్రయాణికులతో పాటు రోడ్లపై తిరుగుతున్న ప్రజలకు చల్లని మజ్జిగ అందించడం ద్వారా నిర్వాహకులు మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బొల్లు సిద్దయ్య గారు జీవితాంతం సేవా కార్యక్రమాలకు అంకితభావంతో పనిచేసిన మహనీయుడని కొనియాడారు. పేదలకు సహాయం చేయడం, దాహార్తి తీర్చడం, అవసరంలో ఉన్నవారికి అండగా నిలవడం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు ఆయన జీవితంలో భాగమయ్యాయని గుర్తు చేశారు. సమాజానికి ఉపయోగపడే పనులు చేయడమే నిజమైన జన్మదిన వేడుక అని ఆయన చూపించిన మార్గం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ప్రస్తుతం తీవ్ర ఎండలు కొనసాగుతున్న వేళ బస్టాండ్‌లలో గంటల తరబడి బస్సుల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు, పనుల నిమిత్తం బయటకు వచ్చిన ప్రజలు, ఆటో డ్రైవర్లు, కూలీలు ఈ చల్లని మజ్జిగ తాగి ఉపశమనం పొందారు. “ఇలాంటి సేవా కార్యక్రమాలు వేసవికాలంలో ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయి” అంటూ పలువురు నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో జి పుల్లపునాయుడు( శ్రీ వెంగమాంబ విద్యాలయం చైర్మన్ ),అల్లం శ్రీనివాసు (సైకాలజిస్ట్), గుండెబోయిన శ్రీనివాసులు, సివి రమణ, గురు ప్రసాద్, రమణ, బొల్లు రామ్మోహన్, భైరవ ప్రసాద్, రామకృష్ణ, రచయిత తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది : మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి

**వెలుగోడు, మే 15 (నంది పత్రిక):** రాష్ట్రంలోని గ్రామాల సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రోడ్లు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల నిర్మాణం, పరిశ్రమల స్థాపన, ప్రాథమిక సౌకర్యాల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు.నంద్యాల జిల్లా గార్గేయపురంవెలుగోడు అభివృద్ధి పనుల్లో భాగంగా వేల్పనూరు నుంచి రేగడగూడూరు వరకు రెండు వరసల రహదారి నిర్మాణం రూ.450 లక్షల ఎండీఆర్ నిధులతో చేపడుతున్న పనులు శుక్రవారం సాయంత్రం రేగడూరులో ఘనంగా భూమిపూజ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర రెడ్డి కూడా ఉన్నారు.రేగడగూడూరు గ్రామానికి చేరుకున్న మంత్రి, ఎమ్మెల్యేలకు గ్రామ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం. ముఖ్యమంత్రి నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ కారణంగా మంత్రి కొంతసేపు కారులోనే పాల్గొనడం అక్కడి ప్రజల దృష్టిని ఆకర్షించింది.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రూ.1,500 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. రైతులు, విద్యార్థులు, వ్యాపారులు ఎంతో ప్రయోజనం పొందుతారని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో లక్షన్నర కోట్ల రూపాయల పెట్టుబడులతో పరిశ్రమలను ఏర్పాటు చేసి యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.గత ప్రభుత్వ పాలనపై విమర్శలు చేస్తూ, ఐదేళ్ల కాలంలో గ్రామాల అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. రోడ్ల మరమ్మతులు కూడా చేయలేదని, అభివృద్ధి కంటే విధ్వంసమే ఎక్కువగా కనిపిస్తుంది. ప్రజలు కూడా గత ఎన్నికల్లో తగిన తీర్పు ఇచ్చి 155 అసెంబ్లీ స్థానాల నుంచి 11 స్థానాలకు పరిమితం చేశారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి కూటమికి కోట్లాది రూపాయల నిధులు సమకూర్చి రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వసతులు మెరుగుపడితేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో అనేక పరిశ్రమలు రాష్ట్రాన్ని వీడిపోయాయని, ప్రస్తుతం పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం కల్పిస్తూ కొత్త పరిశ్రమలను తీసుకువస్తున్నామని అన్నారు. ప్రజలు ప్రజా ప్రభుత్వానికి సహకరించి అభివృద్ధికి సహకరించాలని కోరారు.శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. అభివృద్ధితో పాటు ప్రజలకు ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ఆర్థిక కార్యకలాపాలు కూడా పెరుగుతాయని సూచిస్తున్నాయి.ఈ కార్యక్రమంలో ఆర్ & బి జిల్లా అధికారి శ్రీధర్ రెడ్డి, ఎస్.సి మహేశ్వర రెడ్డి, డీఈఓ మధుసూదన్ రెడ్డి, ఉపాధి హామీ ఏపీఓ నాగజ్యోతి, టిడిపి నాయకులు ఎంపీ శేషిరెడ్డి, ఎల్లాల కృషుడు, అబ్దుల్ కలాం, మోమిన్ రసూల్, కృష్ణారెడ్డి, రఘుస్వామిరెడ్డి, వెంకటరమణ, భద్రుడు, భూపాల్ చౌదరి, రామానాయుడు, నాగశేఖర్, సుధాకర్ రెడ్డి. జాకీర్, మండల స్థాయి అధికారులు, టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మంచి ఆలోచనతో అడుగేయాలి..! నిధులకు కొరత లేదు..!!

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి "జలధార జల హారతి - సాగునీటి సంరక్షణ" లో భాగంగా మైదుకూరు మండలం ముదిరెడ్డిపల్లె, శెట్టివారిపల్లె చెరువుల అభివృద్ధి పనులకు శ్రీకారం

**కడప బ్యూరో చీఫ్ మే 15:నంది పత్రిక** మంచి ఆలోచన, చక్కటి ప్రణాళికతో అడుగు ముందుకేయాలే గానీ.. జిల్లాలో అభివృద్ధి పనులకు ఏ మాత్రం నిధుల కొరత లేదని... జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.శుక్రవారం "జలధార జల హారతి – సాగునీటి సంరక్షణ" లో భాగంగా స్థానిక ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తోకలిసి మైదుకూరు మండలం శెట్టివారిపల్లె చెరువుకు నీరందించే పనులకు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ప్రారంభించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన గ్రామసభలో వారు ప్రసంగించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జలమే సంపద... దాన్ని ఎంత పొదుపుగా వినియోగించుకుంటే అంత సంపదను సృష్టించవచ్చన్నారు. నీరు మనందరికీ సర్వస్వమని, నీటిని సంరక్షించుకోడానికే వంద రోజుల యాక్షన్ ప్లాన్ చేపట్టామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం "నీటి భద్రత-సాగు నీటి సంఘాల బాధ్యత" లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. చెరువుల పునరుద్ధరణ, నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా ఈ కార్యక్రమం చేయపట్టడం జరుగుతోందన్నారు. జిల్లా స్థాయిలో అన్ని శాఖలు సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహించాలని.. నీటి వినియోగదారుల సంఘాలు, గ్రామపంచాయతీలు, ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం ఉండాలన్నారు. ఇప్పటికే అన్ని మండలాల్లో చక్కటి ప్రణాళికలతో జలాధార కార్యక్రమం ద్వారా... భూగర్భజలాలను సంరక్షించి.. సాగునీటి కొరతను తీర్చే పనులు జరుగుతున్నాయన్నారు.జలాధార కార్యక్రమంలో భాగంగా.. ముదిరెడ్డిపల్లె అభివృద్ధికి రణాళికలు సిద్ధం చేయడంతో అటు.. శెట్టివారిపల్లె చెరువుకు ఎస్.ఆర్. – 1, 2 కాలువల అనుసంధానం చేసే ప్రక్రియను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ చెరువుకు నీరందితే ఆయకట్టు ప్రాంత రైతులకు ఎలాంటి సాగునీటి కష్టాలు వుండవన్నారు. రైతు ఆలోచనా విధానంలో మార్పు రావాలని సూచించారు. రైతు ఆలోచనలో మార్పు వస్తేనే లాభాల బాటలో నడవగలడన్నారు. రైతులకు వెన్నుదన్నుగా ఉంటూ.. ఆదాయంలో స్థిరత్వాన్ని అందించేవి ఉద్యాన పంటలే అన్నారు. అధిక తక్కువ నీటి ఖర్చుతో అధిక దీర్ఘకాలిక ఆదాయాన్నిచ్చే ఉద్యాన పంటల సాగుపై మొగ్గుచూపాలన్నారు.విద్యా విషయానికి వస్తే.. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా చక్కటి ఫలితాలను అందిస్తున్నాయన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి వారి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యాలయాలు అత్యున్నతమైన విద్యనందిస్తూ విద్యార్థులు బంగారు భవిష్యత్తులకు బాటలు వేస్తున్నాయన్నారు. కార్పొరేట్ పాఠశాలల్లో అధిక డబ్బులు వెచ్చించి నష్టపోకుండా స్థానికంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఇటీవల పదవ తరగతి పరీక్షల్లో గ్రామానికి చెందిన ఉదయశ్రీ జిల్లాలో ద్వితీయ స్థానం సంపాదించి జిల్లాకే గర్వకారణంగా నిలవడం అభినందనీయమన్నారు. ఇలాంటి విద్యా రత్నాలు ప్రభుత్వ పాఠశాలలో ఉండడం గర్వించదగ్గ విషయమన్నారు. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ వారి సూచనలు జిల్లాకు చక్కటిసీజన్లకు అనుగుణంగా, కాలానికి అనుగుణంగా పంటలను మార్పు చేసుకోవాలన్నారు. చెరువులు గ్రామాల సహజ సంపద అని.. చెరువులలో నీరు గ్రామంలో ప్రతి ఒక్కరి స్థిరఆస్తి అన్నారు. ప్రతి గ్రామంలోను రైతులు, వారి జలఆధారం, వారి పంటల



సాగు, నీటి వినియోగంపై దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా మైదుకూరు నియోజకవర్గంలో చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రోత్సాహం ఎంతో ఉందన్నారు. జిల్లాలో వినూత్న ఆలోచనలతో సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టడం ఆయన ప్రత్యేకత అన్నారు. జిల్లాలో చేయపట్టిన స్మార్ట్ కిచెన్ వ్యవస్థకు రాష్ట్రములోని కాకుండా జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చిందన్నారు. మన ప్రాంతంలో చెరువులు, సాగునీటి కాలువలు, తదితర అన్ని రకాల ఇరిగేషన్ పనుల అభివృద్ధికి జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ ముందుందన్నారు.ఈ కార్యక్రమంలో 10వ తరగతి పరీక్షల ఫలితాల్లో జిల్లాలో ద్వితీయ స్థానం సంపాదించిన శెట్టి వారి పల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని జిల్లా కలెక్టర్ సత్కరించారు.అంతకుముందు ముదిరెడ్డిపల్లెలో నూతనంగా నిర్మించిన రామలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్, ముద్దిరెడ్డిపల్లె చెరువును పరిశీలించి చెరువులో అభివృద్ధికి సంబంధించి పనుల ప్రణాళికల గురించి అధికారులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో బద్వేలు ఆర్డీఓ చంద్రమోహన్, డ్వామా, డీఆర్డీఏ పిడీలు అదిశేషారెడ్డి, రాజ్యలక్ష్మి, స్థానిక నాయకులు, సాగునీటి సంఘాల సభ్యులు, ఇరిగేషన్ అధికారులు, మరియు పెద్ద సంఖ్యలో రైతులు, పొదుపు సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ షాపుల బంద్‌కు సహకరించాలి : కెమిస్ట్స్ అసోసియేషన్.



**వెలుగోడు, మే 15 (నంది పత్రిక):** అఖిల భారత కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్ సమాఖ్య పిలుపు మేరకు ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్న మెడికల్ షాపుల బంద్‌కు ప్రతి ఒక్కరూ సహకరించాలని వెలుగోడు కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు జయరామిరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా గురువారం వెలుగోడులో అసోసియేషన్ సభ్యులు సమావేశమై బంద్ విజయవంతానికి అవసరమైన చర్యలపై చర్చించారు. అనంతరం మండల తహసీల్దార్ శ్రీనివాస్ గౌడ్, ఎస్సై సురేష్‌లకు వినతిపత్రం సమర్పించారు.దేశంలోని మెడికల్ షాపుల వ్యాపారులకు ఎదురవుతున్న సమస్యలు, ఔషధ రంగంలో అమలు చేస్తున్న కొన్ని విధానాలపై నిరసన వ్యక్తం చేస్తూ ఈ బంద్ ఉన్నట్లు అసోసియేషన్ నాయకులు తెలిపారు. ప్రజలు కూడా తమ సమస్యలను అర్థం చేసుకొని సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు హారున్, ప్రసాద్, జబీబుల్లా, జగదీష్ గుప్తా, కిరణ్, అజరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ పరిధిలోని అభివృద్ధి పనులను తనిఖీ చేసిన.. ఆదోని డివిజన్ అభివృద్ధి అధికారి బాలకృష్ణ రెడ్డి



**మంత్రాలయం, మే 15,(నంది) :** మంత్రాలయం మండల పరిధిలోని పంచాయతీ పరిధిలోని పలు అభివృద్ధి పనులను ఆదోని డివిజన్ అభివృద్ధి అధికారి బాలకృష్ణ రెడ్డి శుక్రవారం అకస్మిక తనిఖీ చేశారు. ముందుగా మంత్రాలయం గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్ డబ్ల్యూ పీసీ షెడ్ నిర్వహణను పరిశీలించారు. అనంతరం సచివాలయం2 అలాగే కల్లుదేవ సచివాలయాలను సందర్శించి పలు అభివృద్ధి, పారిశుద్ధ్య కార్యక్రమాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా గ్రామ పారిశుద్ధ్యం, జనగణన నమోదు అంబాసిడర్ల జీతాల విడుదల, ప్రభుత్వం కల్పించిన ఇంటి పన్నుపై 5% రాయితీపై అవగాహనతో పన్నుల వసూళ్లు, ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా అవగాహన కార్యక్రమాలు, గ్రామపంచాయతీ రికార్డుల అప్డేషన్ మరియు ఇతర కార్యక్రమాలను పరిశీలించారు. గ్రామపంచాయతీలలో అన్ని పరామితులు ప్రభుత్వ నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శులను సిబ్బందికి బాలకృష్ణ రెడ్డి ఆదేశించారు. రికార్డుల నిర్వహణ, పన్నుల వసూళ్లు, పారిశుద్ధ్య నిర్వహణ మరియు ప్రజలకు అవగాహన కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీమతి నూర్జహాన్ , పీడీవో శ్రీ ఉపేంద్ర రెడ్డి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# వాడుకున్నాడు - వదిలేశాడు

## ప్రియుడు ఇంటి ముందు ప్రియురాలు బైటయింపు

## ప్రియుడుతోనే పెళ్లి కావాలి - లేకపోతే మరణమే శరణ్యం





**మంత్రాలయం న్యూస్ : –** వారి కులాలు వేరు వేరు. నాలుగేళ్లుగా ప్రేమించుకున్నారు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి వాడుకుని వదిలేశాడు. దీంతో ప్రియుడు ఇంటి ముందు ప్రియురాలు పెళ్లి జరిపించాలని రెండు రోజులుగా బైటాయించి కూర్చింది. పోలీసులను ఆశ్రయించితే వారి నుండి ఎలాంటి స్పందన లేదు. దీంతో ప్రియుడు ఇంటి ముందు బైటాయించి నిరసన తెలిపింది. బాధితురాలు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం మంత్రాలయం మండలం సూగురు గ్రామంలో చాకలి ఆనంద్, లక్ష్మి దంపతులకు ఆరుగురు ఆడపిల్లలు. ఇందులో చివరి చిన్న కూతురు శశికళ ఆరవ తరగతి వరకు చదివింది. అదే గ్రామానికి చెందిన కురువ మునేప్ప కుమారుడు మురళి తో శశికళ కు పరిచయం ఏర్పడి చూపులు కలిసిన తరువాత మనసుకలిశారు తరువాత ఇద్దరు దగ్గరయ్యామని తెలిపింది. ఇలా నాలుగేళ్లుగా సాఫీగా ప్రేమాయణం సాగిందని మధ్య లో మూడు నెలల గర్భం ను మాత్రాలు వేసి గర్భం పోయేటట్టు చేశాడని తెలిపారు. పెళ్లి చేసుకోవాలని అడిగితే మొఖం చాటేశాడని తెలిపారు. మురళి తోనే పెళ్లి చేసుకుంటానని లేకపోతే మరణమే శరణ్యం అని బాధితురాలు తెలిపింది. పోలీసులను ఆశ్రయించిన ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటికి తాళం వేసి ప్రియుడుతో సహా కుటుంబ సభ్యులు పరారి అయ్యారని తెలిపారు.

**గత 4 ఏళ్లుగా ప్రియురాలు శశికళ, ప్రియుడు మురళి ప్రేమించుకుంటున్నారు.** నా తల్లికి నిద్ర మాత్రలు వేసి నన్ను బెదిరించి శరీరకంగా వాడుకున్నాడని ప్రియురాలు అరోప ఆరోపించింది. పెళ్లి చేసుకోనేంత వరకు ఇంటి ముందే బైటాయిస్తానని బాధితురాలు శశికళ ఆవేధన వ్యక్తం చేసింది.కులాలు వేరు కావడంతో ప్రియుడు కుటుంబ సభ్యులు నిరాకరిస్తున్నారని పెళ్లి చేసుకొనేంత వరకు ప్రియుడు ఇంటి ముందే బైటయిస్తానని ప్రియురాలు శశికల డిమాండ్ చేశారు. పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన పోలీసులు పట్టించుకోవడం లేదని బాధితురాలు ఆరోపణలు చేసింది.

# దశదినకర్మ అంటే పవిత్రత:తెలంగాణ శ్రీనివాస్ నాయక్



**కేసముద్రం, మే 15(నంది పత్రిక):**దశదినకర్మ అంటే పవిత్రత అని సామాజిక జాతీయ భావం గల ఉద్యమ నేత, నర్సంపేట కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి తెలంగాణ శ్రీనివాస్ నాయక్ అన్నారు. శుక్రవారం ఇంటికన్నెలో వివిధ కార్యక్రమాలలో భాగంగా వర్ధిల్లి రమ దశదినకర్మ కార్యక్రమానికి హాజరై ప్రగాఢ సానుభూతి, శ్రద్ధాంజలి ఘటించి జోహార్లు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ హిందూ సంప్రదాయాలలో దశదినకర్మకు ప్రత్యేక స్థానం ఉందని, పరమపదించిన వ్యక్తులకు శాంతి చేకూర్చడంతో పాటు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతితో వారి ఇంటికి పవిత్రత చేకూరేలా ముక్కోటి దేవతలు ఆశీర్వదిస్తారని అన్నారు. ఆ సర్వోన్నతుడు కర్మ ఫలాన్ని బట్టి దశదిశలు మార్చే మహోన్నతుడని, అందుకే దశదినకర్మ పవిత్రత అని తెలంగాణ శ్రీనివాస్ నాయక్ అన్నారు.

# కొత్తూరు సుబ్బరాయున్ని సందర్శించిన వైసీపీ నాయకుడు బుడ్డా శేషారెడ్డి

**-ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.**



**పాణ్యం ప్రతినిధి. నంది పత్రిక.మే 15.** ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామాల్లో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి సన్నిధిలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి మరియు నందికొట్కూర్ అబ్జర్వర్ బుడ్డా శేషారెడ్డి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల నారాయణ శర్మ సిబ్బంది ఆలయ మర్యాదలైన పూర్ణకుంభంతో స్వాగతం పలికి శ్రీ స్వామివారికి అభిషేకములు, అర్చనలు పలు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వ మంటపము నందు వైసీపీ నాయకులు బుడ్డా శేషారెడ్డికి శాలువాలు, శేష వస్త్రములు, పూలమాలతో ఘనంగా సత్కరించి స్వామివారి ప్రసాదం, ప్రతిమ, కంకణ ధారణ చేసి వేద ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# మంగళగిరిలో జనసేనని పవన్ కళ్యాణ్ గారి ఆధ్వర్యంలో జనసేన ముఖ్య ఆత్మీయ సమావేశంలోపాల్గొన్న సిరివెళ్ల జనసేన సీనియర్ నాయకులు పెసరాయి చాంద్ భాష



**సిరివెళ్ల (నంది పత్రిక)**జనసేనాని డిప్యూటీ సీఎం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గారి పిలుపు మేరకు ఆళ్లగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు ఇరిగల రాంపుల్లా రెడ్డి గారి అధ్వర్యంలో ఈరోజు మంగళగిరిలోని జఖ కన్వేన్షన్ హాల్ లో జరిగిన జనసేనాని పవన్ కళ్యాణ్ గారి ఆధ్వర్యంలో జనసేన ఉద్యమి ఆత్మీయ సమావేశ కార్యక్రమంలో పాల్గొన్న సిరివెళ్ల జనసేన పార్టీ సీనియర్ నాయకుడు పెసరాయి చాంద్ బాషా ..రాయలసీమ ఎలక్షన్ కమిటీ జోన్ సభ్యులు మాభుసేన్,సాదక్, హుస్సేన్ వలి పాల్గొన్నారు ఈ సందర్భంగా జనసేనాని జనసేన సభ్యత్వాలు చేయించిన ఉద్యమి సాధక్ లను కృతజ్ఞతలు తెలిపి అభినందించారు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ కీలకంగా వ్యవహరిస్తుందని తెలిపారు.అతి త్వరలో రాష్ట్రంలోని అన్ని విధాలుగా ఉన్న పార్టీ కమిటీలను భర్తీ చేస్తామని అంతకుముందు రోజు కొన్ని నియోజవర్గాలపై సమీక్ష నిర్వహిస్తామని ఆయన తెలిపారు. అలాగే మెజార్టీ నియోజకవర్గాల్లో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అవన్నీ నాకు తెలుసు అని ఇలాగే మీ మనోభావాలు దెబ్బ తింటే నేను అందరికంటే ముందు ఉండి మీ సమస్యలు తీరుస్తానని తెలిపారు. ఈ విషయంపై చాలా కఠినంగా ఉంటానని తెలిపారు.

# స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర సాధనలో మరో అడుగు ముందుకేయాలి.

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జిల్లాకు "స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర" అవార్డు రావడం అభినదనీయం



**కడప, బ్యూరో చీఫ్ మే 15 నంది పత్రిక** స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర సాధనలో భాగంగా.. మరో అడుగు ముందుకేసి.. రాష్ట్ర ప్రభుత్వ నూతన విధి విధానాలను పాటిస్తూ జిల్లాను స్వచ్ఛంగా ఆరోగ్యవంతంగా మార్చాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. శుక్రవారం రాత్రి "స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర ప్రదేశ్ " అమలుపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టర్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, కేఎంసి కమిషనర్ హెచ్.ఎస్. భావన హాజరయ్యారు.విసి అనంతరం సంబందిత అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మంచి ఆలోచనలు, ఆరోగ్యవంతమైన శరీరం, స్వచ్ఛమైన వాతావరణం, ఇంటి దగ్గర, పనిచేసే చోట పరిశుభ్రతలతో మన రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్రగా, స్వచ్ఛ ఆంధ్రగా తీర్చిదిద్దుకుందామని.. అలాగే వైఎస్ఆర్ కడప జిల్లాను కూడా స్వచ్ఛ జిల్లాగా తీర్చి దిద్దేందుకు జిల్లా ప్రజలు బాధ్యత తీసుకునేలా అవగాహన పెంచి.. ఆ మేరకు స్వచ్ఛత వైపు ఒక ముందడుగేద్దామన్నారు. మూడవ శనివారాన్ని "స్వచ్ఛ దివస్" గా పాటించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర పాటించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి సూచనల మేరకు.. స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాన్ని, రాష్ట్ర ప్రభుత్వం జు – వేస్ట్ మేనేజ్మెంట్ అమలుకు నూతన జీవోను విడుదల చేయడం జరిగిందన్నారు. సిటిజెన్ ఫీడ్ బ్యాక్ తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. పట్టణాల్లో మ్యాజిక్ డ్రెయిన్స్, స్వచ్ఛ రథం, స్వచ్ఛపథం అనే నూతన కార్యక్రమాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టడం జరిగిందని ఆ కార్యక్రమాలను జిల్లాలో నిరాటంకంగా అమలు చేయాలన్నారు. నగర, పట్టణాల సుందరీకరణ, అన్ని పాఠశాలల నుండి వ్యర్థాలను సేకరించడం, ఎస్టీపి/ ఎస్ఎస్టీపిల నిర్వహణ, స్థల సేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర సాధనలో భాగంగా.. ఇప్పటివరకు అత్యుత్తమ సేవలందించి ఉత్తమ అవార్డులకు ఎంపికైన జిల్లాకు చెందిన పీఆర్ శాఖకు జిల్లా కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. ముఖ్యమంత్రి అందించిన ప్రశంశలు, అభినందనలతో అదే స్ఫూర్తితో.. జిల్లా అధికారులు మరింత మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో సుబ్రహ్మణ్యం, సీపీవో హజరతయ్య, కేఎంసి అదనపు కమీషనర్ రాకేష్ చంద్రం, డీపీవో వెంకట సుబ్బయ్య, మున్సిపల్ కమిషనర్లు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, సంబందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నీడ కనిపిస్తే చాలు...



**జూపాడుబంగ్లా :మే :15: (నంది పత్రిక)** ఉదయం 9 గంటలకే బాణుడు ప్రతాపంచూపిస్తుండడంతో మేత కోసం వెళ్లే మూగజీవాలు తల్లడిల్లి పోతున్నాయి. దొరికింది తిని 11 గంటల కంతా సేద దిర్చుకునేందుకు చెట్లదాపునకు పరుగులు తీస్తున్నాయి.వీటితోపాటు గొర్రెల కాపరులు సైతం చెట్టు నీడనే కాలం గడుపుతున్నారు. మూగజీవాలే కాదు.. పంట పొలాల్లో పనులకు వెళ్లే రైతులు. కూలీలు ఎండతో ఇబ్బందులు పడుతున్నారు. ఎండ తీవ్రతకు వడదెబ్బ తగులుతుందని ప్రజల అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచనలు చేస్తున్న రెక్కాడితే కానీ డొక్కాడని పల్లె ప్రజలు పంట పొలాలకు వెళ్లలేక తప్పడంలేదు .మూగజీవాలు సైతం దొరికిన కాడికి తినడం.. పంట పొలాల్లో అక్కడక్కడ ఉన్న చెట్ల కింద గంటల తరబడి ఉండవలసిన పరిస్థితి ఏర్పడింది.

# బ్రిటన్ తొలి బిలియనీర్ క్రీడాకారుడిగా డేవిడ్ బెక్‌హామ్.. సంపద విలువ రూ. 12,800 కోట్లు!

ప్రపంచ ఫుట్‌బాల్ లెజెండ్, మాజీ మాంచెస్టర్ యునైటెడ్ స్టార్ డేవిడ్ బెక్‌హామ్ అరుదైన ఘనత సాధించాడు. బ్రిటన్‌లో తొలి బిలియనీర్ క్రీడాకారుడిగా చరిత్ర సృష్టించాడు. సండే టైమ్స్ 2026 రిచ్ లిస్ట్ ప్రకారం, బెక్‌హామ్, ఆయన భార్య విక్టోరియా సంయుక్త సంపద భారత కరెన్సీలో సుమారు రూ. 12,800 కోట్లకు (1.185 బిలియన్ పౌండ్లు) చేరింది. దీంతో క్రీడా రంగంలో అత్యంత ధనవంతుల జాబితాలో ఈ జంట రెండో స్థానంలో నిలిచింది. అమెరికా మేజర్ లీగ్ సాకర్‌లో అత్యంత విలువైన క్లబ్‌గా పేరొందిన ఇంటర్ మయామికి బెక్‌హామ్ సహ యజమానిగా ఉన్నాడు. ఈ క్లబ్ విలువ సుమారు రూ. 12,000 కోట్లుగా (1.45 బిలియన్ డాలర్లు) ఉంది. దీంతో పాటు అడిడాస్, హ్యూగో బాస్ వంటి అంతర్జాతీయ బ్రాండ్లకు అంబాసడర్‌గా వ్యవహరిస్తూ భారీగా ఆర్జిస్తున్నారు. ఆయన భార్య విక్టోరియా బెక్హామ్ ఒకప్పటి స్పైస్ గాల్స్ మ్యూజిక్ బ్యాండ్ సభ్యురాలు. ఆమె తన ఫ్యాషన్ లేబుల్ ద్వారా భారీగా సంపదను ఆర్జించారు.

ఒకవైపు బెక్‌హామ్ సంపద పెరుగుతుంటే, మరోవైపు మాంచెస్టర్ యునైటెడ్ సహ యజమాని సర్ జిమ్ రాట్‌క్లిఫ్ ఆస్తి గతేడాది కాలంలో గణనీయంగా తగ్గింది. ఆయన సంపద సుమారు రూ. 20,000 కోట్లు (1.85 బిలియన్ పౌండ్లు) తగ్గి, దాదాపు రూ. 1.64 లక్షల కోట్లకు చేరింది. ఆయనకు చెందిన ఇనియోస్ పెట్రోకెమికల్స్ కంపెనీ నష్టాల పాలవడం ఇందుకు ప్రధాన కారణంగా తేలింది.

